News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 04 | సంచిక :335 | ఖమ్మం | గురువారం జనవరి 15, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సంక్రాంతి వచ్చింది... సందడి తెచ్చింది



## నేడే పెద్ద పండుగ.. తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సంబరాలు..!!



తెలుగు రాష్ట్రాలకు అతిపెద్ద పండుగగా పేరొందిన సంక్రాంతి నేడు వైభవంగా జరుపుకుంటున్నారు. సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పుణ్య ఘడియతో భోగభాగ్యాలు కలుగుతాయని హిందువుల విశ్వాసం. పంటలు కోసి ఇంటికి చేరే సమయమే కావడంతో సంక్రాంతి రైతుల పండుగగా ప్రత్యేక గుర్తింపు పొందింది. కష్టపడి పండించిన పంట ఫలితాన్ని ఆనందంగా ఆస్వాదించే సందర్భమే ఈ పండుగ.గ్రామాల్లో రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చేస్తాయి. పిల్లలు గాలిపటాలు ఎగరేస్తూ సంబరాల్లో మునిగిపోతారు. ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, బూరెలు, పాయసం వంటి పిండి వంటకాలతో సువాసనలు వెదజల్లుతాయి. పెద్దలుచిన్నలు అన్న తేడా లేకుండా అందరూ కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవడం సంక్రాంతి ప్రత్యేకత.సంక్రాంతి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది కుటుంబ బంధాలను బలపరుస్తుంది. పట్టణాల్లో ఉద్యోగాలు, చదువుల కోసం దూరమైనవారు స్వగ్రామాలకు చేరుకుని బంధువులతో కలిసి సంబరాలు చేసుకుంటారు. ఇది ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది.తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతిని మూడు రోజులపాటు జరుపుకుంటారు. భోగి, సంక్రాంతి, కనుమ అనే పేర్లతో ప్రతి రోజు ప్రత్యేక సంప్రదాయాలు ఉంటాయి. దేశవ్యాప్తంగా ఈ పండుగను పొంగల్, లోహ్రీ, మాఘ్ బిహు వంటి పేర్లతో జరుపుకుంటున్నారు. పేరు మారినా భావం ఒక్కటేప్రకృతికి కృతజ్ఞత, శ్రమకు ఫలితం, ఆనందానికి ఆరంభం. అందుకే సంక్రాంతి ప్రతి ఇంట్లో వెలుగులు నింపే మహాపండుగగా నిలుస్తోంది.



భాగ్యానిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలోకి కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### సెలవు

సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి నేడు ,రేపు సెలవు. కావున పత్రిక వెలువడదు.. తిరిగి పునర్దర్శనం ఆదివారం.

# కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు వినియోగించుకుందాం

- తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు
- హైదరాబాద్‌కు వాటర్‌గ్రిడ్.. మల్లన్నసాగర్‌లో నీటి నిల్వపై దృష్టి
- బృహత్తర ప్రణాళిక దిశగా అడుగులు
- నీటిపారుదల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు మొదట రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. తదుపరి మరో టీఎంసీ కూడా తరలించేలా పనులు చేపట్టింది. మూడో టీఎంసీకి దాదాపు రూ.34 వేల కోట్ల అంచనాలతో నిర్మాణాలు చేపట్టగా.. సుమారు రూ.18,000 కోట్ల పనులు పూర్తయ్యాయి. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులను.. ప్రస్తుతం తిరిగి వినియోగంలోకి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు ఎత్తిపోయడానికి ప్రభుత్వం డీపీఆర్ రూపకల్పనకు ఉత్తర్వులు జారీచేసింది. అయితే సుందిళ్లకు వచ్చే ఈ జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు వేగంగా తరలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో గతంలో చేపట్టిన మూడో టీఎంసీ పనులను వినియోగంలోకి తేవాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే చేసిన ఖర్చు ఎంత? పూర్తిస్థాయిలో పనులు అందుబాటులోకి రావాలంటే ఇంకా ఎంత ఖర్చు పెట్టాలి? అనే దానిపై పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా నీటి పారుదల శాఖను ఆదేశించినట్లు తెలిసింది.

**రాజధాని అవసరాలు తీర్చేలా..**

హైదరాబాద్ నగరం విస్తరిస్తుండగా.. పారిశ్రామిక, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు నీటిని తరలించేందుకు పనులు చేపడుతున్నారు. దీంతోపాటు హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మల్లన్నసాగర్‌లో పెద్దఎత్తున నీటి నిల్వకు అవకాశం ఉండడంతో దాన్ని ఎందుకు

వివరాలు 2లో..

## 'పాలమూరు-రంగారెడ్డి'ని ఎందుకు పూర్తి చేయలేదు



పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మత్స్యసహకారశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలిసి బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ పురపాలికలో రూ.14 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కూడలిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.."తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని కేసీఆర్‌కు అధికారం కట్టబెడితే కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. మూడేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేస్తామన్న కేసీఆర్.. పదేళ్లైనా ఆ పని చేయలేదు. ఇప్పుడు 90 శాతం పూర్తిచేశామని అబద్ధాలు చెబుతున్నారు. కృష్ణా నీటి వినియోగంలో తప్పిదాలు చేసి పాలమూరును ఎండబెట్టారు. కేసీఆర్ ఏడాదికి ఒక్కసారే కనిపిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజులో 18 గంటలూ ప్రజల కోసం శ్రమిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి" అని కోరారు.

## రక్షణ బడ్జెట్ 2026 పై ఎఫ్ఐసిసిఐ కీలక సూచన




న్యూ దిల్లీ: అంతర్జాతీయంగా భద్రతా పరిస్థితులు రోజు రోజుకు మరింత సంక్లిష్టంగా మారుతున్న నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ 2026 లో రక్షణ రంగాని కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని

వివరాలు 2లో..

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు



- మహిళా ఐఏఎస్‌పై కథనం ప్రసారంపై ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న సిట్
- దొంతు రమేశ్, సుధీర్ అరెస్టు.. ఒకరికి నోటీసుల జారీ
- ఆ ఛానెల్ కార్యాలయంలో సోదాలు.. సీపీయూ స్వాధీనం

మహిళా ఐఏఎస్ అధికారిపై కథనాల ప్రసారం కేసులో.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) దూకుడుగా ముందుకెళ్తోంది. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్(52), రిపోర్టర్ సుధీర్(39)లను మంగళవారం రాత్రి అరెస్టు చేసింది.

వివరాలు 2లో..

# తెలంగాణ... ఎగుమతులకు ధీమా

2024లో వాటి విలువ రూ.1.17 లక్షల కోట్లు
ఎగుమతుల సన్నద్ధత సూచీలో దేశంలో 8వ ర్యాంకు
ఐటీ, ఫార్మా రంగాల్లో మెరుగైన స్థానం
వస్తు ఉత్పత్తిపై దృష్టి సారించాలని నీతి ఆయోగ్ సూచన

"ఐటీ, ఫార్మా, వ్యవసాయం, తయారీ రంగాల్లో గణనీయ వృద్ధిని నమోదు చేస్తూ ఎగుమతుల సన్నద్ధత సూచీ-2024లో తెలంగాణ దేశంలోనే ఎనిమిదో స్థానంలో (57.14% స్కోరు) నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఐదో స్థానంలో ఉంది.దేశవ్యాప్తంగా 68.01% స్కోరుతో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది" అని నీతి ఆయోగ్ వెల్లడించింది. రాష్ట్రాల ఎగుమతుల సన్నద్ధత

వివరాలు 2లో..




## నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా... ఇంత దౌర్జన్యం అవసరమా?




- తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్
- రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
- ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
- మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
- బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



న్యూ దిల్లీ : ప్రధాని మోదీ ప్రజలకు మకర సంక్రాంతి, మాఘ బిహు, పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ భారతీయ సంస్కృతి -సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి

వివరాలు 2లో..

# కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు వినియోగించుకుందాం

- మొదటి పేజీ తరువాయి

వినియోగించుకోవద్దనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు.. అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని సరఫరా చేసి.. భవిష్యత్తు అవసరాలకు నీటి నిల్వలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని భావిస్తోంది. హైదరాబాద్ నగరానికి పవర్ గ్రిడ్ మాదిరి.. వాటర్ గ్రిడ్ ఒకటి ఉంటే బాగుంటుందని సీఎం సూచించినట్లు తెలిసింది. మూడో టీఎంసీ పనులు.. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో నీటినిల్వకు ఉన్న అవకాశాలు.. హైదరాబాద్‌కు ఆ నీటి తరలింపు.. వీటన్నింటిపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి.. నీటిపారుదలశాఖను ఆదేశించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా వాటర్ గ్రిడ్‌కు సంబంధించి ప్రతిపాదనలతో రావాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

పునరుద్ధరణ సరిగా చేయకుంటే ప్రభుత్వానికి తలపోటు

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు చక్కగా చేయకుంటే.. ప్రభుత్వానికి తలనొప్పి వచ్చే అవకాశాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. భారాస ప్రభుత్వంలో 2023లో కుంగుబాటు, ఇతర లోపాలతో బయటపడ్డ 3 బ్యారేజీలను జాగ్రత్తగా వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నట్లు సమాచారం. బ్యారేజీల పునరుద్ధరణకు ఆసక్తి వ్యక్తీకరణ పద్ధతి ద్వారా డిజైనర్ సంస్థను నీటిపారుదల శాఖ ఎంపిక చేస్తోంది. ఈ విషయంలో జాగ్రత్త వహించాలని, డిజైన్లను కేంద్ర జల సంఘానికి పంపించి.. పక్కాగా నిర్ధారించుకున్నాకే పనులు చేపట్టాలని సూచించినట్లు సమాచారం. లేదంటే లోపాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ వచ్చే అవకాశాలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది.

# తెలంగాణ... ఎగుమతులకు ధీమా

- మొదటి పేజీ తరువాయి

సూచీ-2024 నివేదికను బుధవారం విడుదల చేసింది. "దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి చేరింది. అంతర్జాతీయంగా సవాళ్లు నెలకొన్నా ఎగుమతుల్లో ఈ రాష్ట్రం 22.9% వృద్ధి నమోదు చేసింది. 2023తో పోల్చితే 2024 నాటికి ఎగుమతుల విలువ రూ.95 వేల కోట్ల నుంచి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. దేశ బయలాజికల్స్, ఫార్మాలలో 35.2%, ఐటీ, సేవారంగ ఎగుమతుల్లో 10% తెలంగాణ నుంచే ఉన్నాయి" అని అభినందించింది. అదే సమయంలో.. 2030 నాటికి రూ.5.4 లక్షల కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని సూచించింది.

**నివేదికలో ముఖ్యాంశాలు..**

హైదరాబాద్‌లోని జీనోమ్‌వ్యాలీ, ఫార్మా, భారీ బల్క్‌డ్రగ్ పార్కులతో తెలంగాణ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మారింది.

హైదరాబాద్‌లో వెయ్యికి పైగా రక్షణ ఎంఎస్ఎంఈ సంస్థలు, 200కి పైగా ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలున్నాయి. ఫ్రాన్స్ అవతల రఫేల్ ఎయిర్‌క్రాఫ్ట్ బాడీ అసెంబ్లింగ్ యూనిట్ ఇక్కడే ఉంది.

వరంగల్‌లోని కాకతీయ టెక్స్‌టైల్ పార్కు... వస్త్ర ఎగుమతులకు కీలకం.

రెండు ఎయిర్‌కార్గో టెర్మినల్స్, 838 టన్నుల కోల్డ్ స్టోరేజీలు, 169 పారిశ్రామిక జోన్లు, 4,926 కి.మీ జాతీయ రహదారులు అదనపు బలాలు.

**ఎన్నో బలహీనతలు...**

తెలంగాణలో పూర్తిస్థాయిలో వనరుల వినియోగానికి సంస్థాగత సవాళ్లు నెలకొన్నాయి. భూసేకరణలో అడ్డంకులు, ఆలస్యం, న్యాయసవాళ్లు, స్థానికుల నిరసనలతో ఫార్మాసిటీ లాంటి ప్రాజెక్టులు నెమ్మదించడంతోపాటు పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. 600-700 కి.మీ దూరంలోని కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులపై ఆధారపడటంతో రవాణా ఖర్చులు, రవాణా సమయం పెరుగుతున్నాయి. హైదరాబాద్ చుట్టూనే అభివృద్ధి కేంద్రీకృతం కావడంతో ప్రాంతీయ అసమానతలు ఏర్పడి సమ్మిళిత వృద్ధి లక్ష్యం నెరవేరడం లేదు.

మరెన్నో అవకాశాలు

2030 నాటికి ఈవీ క్లస్టర్లు, టెస్టింగ్ సదుపాయాలతో ఈవీ రంగంలో రూ.33,472 కోట్ల పెట్టుబడులతో దాదాపు 1.2 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది.

ఆదిభట్ల సెజ్, హైదరాబాద్ ఏరోస్పేస్ పార్కులతో రక్షణరంగంలో 2024 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రాష్ట్ర ఎగుమతులు 3.61 బిలియన్ డాలర్లుగా నమోదవడం సానుకూల అంశం.

తెలంగాణ జీసీసీల హబ్‌గా మారుతోంది. ఇక్కడున్న 355 జీసీసీలు మూడు లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులు, మెగాఫుడ్ పార్కులు, అగ్రి ఎగుమతుల జోన్లు అదనపు బలం.

**అమెరికాతో అనిశ్చితి... హెచ్చరిస్తున్న దక్షిణాసియా దేశాలు**

తెలంగాణ నుంచి ఎగుమతుల్లో 28% అమెరికాకే వెళు తున్నాయి. ఇలా ఒకే దేశంపై ఎక్కువ ఆధారపడటంతో అక్కడ అకస్మాత్తుగా సుంకాలు పెరిగినా, రక్షణాత్మక విధానాలు అమలు చేసినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడనుంది.

ఐటీ, సేవారంగాల స్థాయిలో వస్తు ఎగుమతులు అభివృద్ధి చెందలేదు.

బియ్యం, వస్త్రాలు, తేలికపాటి తయారీ వంటి రంగాల్లో వియత్నాం, థయ్‌లాండ్, బంగ్లాదేశ్ తదితర దక్షిణాసియా దేశాల నుంచి గట్టిపోటీ నెలకొంది.

# నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా... ఇంత దౌర్జన్యం అవసరమా?

- మొదటి పేజీ తరువాయి

పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు. "రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# రక్షణ బడ్జెట్ 2026 పై ఎఫ్ఐసిసిఐ కీలక సూచన

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమల సంఘం ఎఫ్ఐసిసిఐ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేసింది. పెరిగిన భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయ సంఘర్షణలు, సాంకేతిక ఆధారిత యుద్ధాల ముప్పు దృష్ట్యా, రక్షణ రంగంలో ఉత్పాదక మూలధన వ్యయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఎఫ్ఐసిసిఐ తన ప్రీ-బడ్జెట్ మెమోరాండంలో పేర్కొంది. భారతదేశపు బయట భద్రతా వాతావరణం ప్రస్తుతం తీవ్రమైన అనిశ్చితితో నిండి ఉందని తెలిపింది. ప్రత్యర్థి దేశాలు స్వయంచాలక ఆయుధాలు, హైపర్‌సోనిక్ మిసైళ్లు, యుఏవీ స్వార్మ్‌లు, కృత్రిమ మేధస్సు ఆధారిత యుద్ధ సాంకేతికతల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని ఎఫ్ఐసిసిఐ హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో భారతదేశం తన ప్రాదేశిక సమగ్రతను, వ్యూహాత్మక స్వావలంబనను కాపాడు కోవాలంటే బలమైన, ఆధునిక, సాంకేతికంగా సన్నద్ధమైన రక్షణ నిర్మాణం అవసరమని స్పష్టం చేసింది. భవిష్యత్తు యుద్ధాలు భూమి, గాలి, సముద్రం, సైబర్, అంతరిక్షం, ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రం వంటి బహుళ డొమైన్‌లలో జరుగుతాయని. అందుకు తగినట్లుగా నెట్‌వర్క్ ఆధారిత, ఏఐ సమగ్ర సామర్థ్యాలను అభివృద్ధి చేయాలని సూచించింది. ఇందులో భాగంగా రక్షణ బడ్జెట్ 2026 లో నాలుగు ప్రధాన దిశలను సూచించింది ఎఫ్ఐసిసిఐ. 1. మూలధన వ్యయం పెంపు: 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ మంత్రిత్వ శాఖకు రూ. 6.81 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు చేసినప్పటికీ మొత్తం బడ్జెట్‌లో మూలధన వ్యయం వాటాను 26 శాతం నుంచి కనీసం 30 శాతానికి పెంచాలని ఎఫ్ఐసిసిఐ సూచించింది. డిఆర్డిఓ కి బలమైన మద్దతు: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ.)కి కేటాయింపులను మరింత పెంచాలని ఎఫ్ఐసిసిఐ అభిప్రాయపడింది. రాబోయే బడ్జెట్‌లో అదనంగా రూ. 10 వేల కోట్ల నిధులు కేటాయిస్తే, ప్రైవేట్ రంగంతో కలిసి డీప్ టెక్, ఫ్రంటియర్ టెక్నాలజీల పై పరిశోధనకు మరింత ఊతం లభిస్తుందని తెలిపింది. ఆదాయం పెరిగి పన్నులు తగ్గుతాయా?, ఈ సారి బడ్జెట్‌లో ఈ మూడు అంశాలే కీలకం!. 3. రక్షణ పారిశ్రామిక కారిడార్లు: ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఏర్పాటైన రక్షణ పారిశ్రామిక కారిడార్లతో మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్న ఎఫ్ఐసిసిఐ.. తూర్పు భారతదేశంలో మరో రక్షణ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇది ఉద్యోగాల సృష్టి, పరిశోధనాభివృద్ధి, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపింది. 4. రక్షణ ఎగుమతుల ప్రోత్సాహం: గత కొన్నేళ్లలో వేగంగా పెరుగుతున్న రక్షణ ఎగుమతులను మరింత పెంచేందుకు ప్రత్యేక వ్యూహం అవసరమని ఎఫ్ఐసిసిఐ సూచించింది.

# కొత్త వాహనాలు కొనుగోలు పై 10 శాతం బాదుడు ఉత్తర్వులు జారీ

-మొదటిపేజీ తరువాయి

భద్రత సెస్‌ను విధించాలని నిర్ణయించింది. ఇప్పటికే రవాణా శాఖ వసూలు చేసే లైఫ్ ట్యాక్స్‌కు ఇది అదనం. ఈ నిర్ణయానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది, దీనికి సంబంధించి ఆర్డినెన్స్ కూడా జారీ అయింది. దీంతో వాహన కొనుగోలుదారుల పై అదనపు భారం పడనుంది. ఈ కొత్త పన్ను వివరాలను ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కొత్తగా కొనుగోలు చేసే సొంత వాహనాల మీద ఇప్పటికే చెల్లిస్తున్న లైఫ్ ట్యాక్స్ పై 10 శాతం సెస్ వసూలు చేయాలని ఏపీ రవాణా శాఖ నిర్ణయించింది. ఈ అదనపు సెస్ వసూలు కోసం ఏపీ మోటార్ వాహన పన్ను చట్టం-1963 ను సవరించాలని రవాణా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. తాజాగా రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. అనంతరం ఈ అంశం పై మంత్రివర్గం నిర్ణయాన్ని గవర్నర్ కు పంపారు. ఆపై న్యాయశాఖ 10 శాతం సెస్ విధింపు పై ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం లైఫ్ ట్యాక్స్ చెల్లించే వాహనాలు ఇక పై అదనంగా 10 శాతం రహదారి భద్రతా సెస్సును కూడా చెల్లించాల్సి ఉంటుంది. వాహనాల కొనుగోలుదారులు తమ వాహనాల ధర పై కనిష్ఠంగా 9 శాతం నుంచి గరిష్ఠంగా 18 శాతం వరకు లైఫ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ లైఫ్ ట్యాక్స్ పై అదనంగా 10 శాతం సెస్ కూడా చెల్లించాలి. ఉదాహరణకు, లక్ష రూపాయలకు పైగా ఖరీదైన బైక్ కొనుగోలు చేసే వ్యక్తి ఆ మొత్తం మీద 12 శాతం లైఫ్ ట్యాక్స్ అంటే రూ.12,000 చెల్లించాలి. నూతనంగా తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల ఇక పై ఈ లైఫ్ ట్యాక్స్ మీద అదనంగా 10 శాతం రోడ్ సేఫ్టీ సెస్ అంటే రూ.1,200 చెల్లించాల్సి వస్తుంది. అలాగే రూ.25 లక్షల ఖరీదైన కారు కొనుగోలు చేసేవారు 18 శాతం లైఫ్ ట్యాక్స్ (అంటే రూ.4.50 లక్షలు)తో పాటు అదనంగా మరో 10 శాతం రోడ్డు భద్రత సెస్ కింద రూ.45,000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విషయం పై రవాణా శాఖ వివరణ ఇస్తూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 28 శాతం జీఎస్టీని 18 శాతానికి తగ్గించిందని తెలిపింది. రోడ్డు భద్రత కోసం విధిస్తున్న ఈ సెస్ చాలా చిన్న మొత్తమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, వసూలు చేసే ఈ 10 శాతం సెస్‌ను రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఉపయోగించాలని నిర్ణయించారు. ఈ నిధులతో రహదారుల మరమ్మతులు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) తొలగించడం, సిగ్నలింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి పనులు చేపడతామని అధికారులు తెలిపారు.

# సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు అని ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత, మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

## ఇరాన్ లో ఆందోళనకారులకు ట్రంప్ మద్దతు..

వేలలో నేలకు రాలుతున్న ఆందోళన కారులు



ఇరాన్ : ఇరాన్ లో ఆందోళన కారులకు అమెరికా అధ్యక్షుడు మొదట నుంచీ మద్దతుగా ఉన్నారు. అవసర మైతే అక్కడి ప్రభుత్వం మీద సైనిక చర్య కూడా తీసుకుంటామని తెలిపారు. తాజాగా దీనికి సంబంధించి ఆయన మరో పోస్ట్ పెట్టారు. నిరసనలు కొనసాగించాలని, ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ నిరసనకారులకు పిలుపునిచ్చారు. పోరాటానికి సాయం చేస్తామని అన్నారు. హంతకులు, దాడులు చేసేవారి పేర్లను నమోదు చేసుకోండి. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. నిరసనకారుల హత్యలు ఆపే వరకు ఇరాన్ అధికారులతో అన్ని సమావేశాలను రద్దు చేసుకున్నా. నిరసనకారులకు సాయం అందిస్తా అటూ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆందోళనల్లో వేల మందికి పైగా మృతి?, ఇరాన్ లో ఆందోళనల్లో ప్రజలు చనిపోతున్నారు కానీ ఇప్పటి వరకు 700 లేదా 800 మంది మాత్రమే చనిపోయారని అక్కడి ప్రభుత్వం లెక్కలు చెబుతోంది. మహా అయితే రెండు వేలు ఉండొచ్చని అధికారులు చెప్పారు. కానీ అవన్నీ తప్పుడు లెక్కలు అంటోంది స్థానిక వెబ్ సైట్. దీనికి సంబంధించి ఇరాన్ ఇంటర్నేషనల్ అనే వెబ్ సైట్ సంచలన కథనాన్ని పోస్ట్ చేసింది. ఆందోళనల్లో 12 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు ఈ వెబ్ సైట్ చెబుతోంది. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో ప్రజలతో పాటూ భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు, తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటు చేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని తెలిపింది. ఇరాన్ లో ఇంతకు ముందు ఎప్పుడూ ఈ తరహా ఆందోళనలు జరగలేదని ఆ వెబ్ సైట్ చెబుతోంది.

## ఈ సంక్రాంతి తెలుగు ప్రజలకి సౌభాగ్యాన్ని అందించాలి పవన్

-మొదటిపేజీ తరువాయి

ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు. మహా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వర్యం, సమృద్ధి, శుభమంగళాలను ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని వేడుకుంటున్నానని చెబుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు

- మొదటి పేజీ తరువాయి

అదే ఛానెల్ రిపోర్టర్ పరిపూర్ణాచారిని అదుపులోకి తీసుకుని బుధవారం సాయంత్రం వరకు విచారించి నోటీసులిచ్చి వదిలేసింది. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్‌రంజన్ ఫిర్యాదుతో.. ఈ నెల 10న హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదైంది. ఎన్‌టీవీ యాజమాన్యం, ఎడిటర్లు, రిపోర్టర్లు, యాంకర్లు, తెలుగు స్క్రైబ్, ఎంఆర్ మీడియా తెలంగాణ, ప్రైమ్9 తెలంగాణ, పీవీ న్యూస్, సిగ్నల్ టీవీ తెలుగు, వోల్గా టైమ్స్, మిర్రర్‌టైమ్ అఫీషియల్, టీన్యూస్ తెలుగు తదితర ఛానెళ్ల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్‌ను రాత్రి 10 గంటల సమయంలో శంషాబాద్ విమానాశ్రయం దగ్గర సిట్ అదుపులోకి తీసుకుంది. రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిలను రాత్రి వేళ అదుపులోకి తీసుకుని బషీరాబాగ్‌లోని సీసీఎస్‌కు తరలించింది. ఈ ముగ్గురినీ బుధవారం సుదీర్ఘంగా విచారించింది. సాయంత్రం 6 గంటల సమయంలో పరిపూర్ణాచారికి నోటీసులిచ్చి వదిలేసింది. రాత్రి రమేశ్, సుధీర్‌లను జడ్జి వద్ద హాజరు పరిచేందుకు తీసుకు వెళ్లారు. యాంకర్ దేవి నుంచి ఛానెల్ కార్యాలయంలో స్టేట్‌మెంట్ తీసుకుంది. మంగళవారం రాత్రి ఎన్టీవీ సీఈవో రాజశేఖర్ ఇంటికి వెళ్లగా ఆయన అక్కడ లేరు. కొన్ని ఛానెళ్లు, యూట్యూబ్ ప్రతినిధులకు ఫోన్లు చేసినా స్పందించలేదని తెలిసింది.

పోలీసు సోదాలతో హైడ్రామాసీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర నేతృత్వంలోని బృందం బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఎన్టీవీ కార్యాలయానికి వెళ్లినప్పుడు కొద్దిసేపు హైడ్రామా చోటుచేసుకుంది. కేసు దర్యాప్తులో భాగంగా విచారించేందుకు వచ్చామంటూ భద్రతా సిబ్బందిని తోసుకుంటూ లోపలికి వెళ్లగా.. ఎన్టీవీ సిబ్బంది నిరసన తెలిపారు. పోలీసులు డౌన్‌డౌన్ అంటూ గట్టిగా నినాదాలు చేశారు. 'కథనాలు ప్రసారం చేసేందుకు ఉపయోగించిన కంప్యూటర్లు ఎక్కడున్నాయో చెప్పాలి. విచారణ ఆలస్యమవుతోంది' అని పోలీసులు సిబ్బందికి చెప్పగా.. వారు తమకు తెలియదని చెప్పారు. 'చెప్పకపోతే అన్నీ తీసుకెళ్తాం. సర్వర్ ఎక్కడుంది..' అని పోలీసులు మళ్లీ ప్రశ్నించారు. సిబ్బంది ఆందోళనలతో గందరగోళం నెలకొనగా పోలీసులు కొద్దిసేపు బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత లోపలికి వచ్చి కేసు విచారణకు సహకరించాలంటూ అప్పటికప్పుడు ఎన్టీవీ యాజమాన్యానికి లేఖ రాసి ఇచ్చారు. ఛానెల్‌లో ప్రసారమైన కథనానికి సంబంధించి స్క్రిప్టు, ఇతర వివరాల ప్రతులు, ఒక సీపీయూ స్వాధీనం చేసుకున్నారు.

**సహకరించకుండా ఎందుకు పారిపోతున్నారు?: సజ్జనార్**

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఓ విలేకరి ప్రశ్నకు స్పందిస్తూ.. 'విచారణలో భాగంగా పిలిచినప్పుడు రావాలి కదా..? ఒక జర్నలిస్టు రాత్రి పారిపోయేందుకు ప్రయత్నించారు. సాయంత్రం 5.30 గంటలకు బ్యాంకాక్‌కు టికెట్ బుక్ చేసుకుని వెళ్తున్నారు. అందుకే ఇళ్లల్లో సోదాలకు వెళ్లాం. ఛానెల్ సీఈవో ఎక్కడున్నారు? తప్పు చేయకపోతే ఎందుకు భయం..? విచారణలో భాగంగా అందర్నీ పిలుస్తాం. ఎక్కడున్నా పట్టుకొచ్చి చట్టం ముందు ప్రవేశపెడతాం. అరెస్టుల తర్వాత పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం మీద కొందరు విమర్శలు చేస్తున్నారు. నిరంకుశ ప్రభుత్వం, ఎమర్జెన్సీ వచ్చిందని అంటున్నారు. ఎమర్జెన్సీ వస్తే ఇలా మాట్లాడేవాళ్లమా..? అందరూ లోపల ఉండేవారు. దర్యాప్తులో భాగంగా సోదాలకు వెళ్తాం. ముఖ్యమంత్రి మీద అసభ్య పోస్టులు పెట్టిన కేసులోనూ సిట్ దర్యాప్తు జరుపుతోంది" అని సజ్జనార్ వివరించారు.

# మంజతో మహిళకు గాయాలు



**జనవరి 14 (సీ కే న్యూస్) చేగుంట:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన చైనా మాంజా వినియోగంతో చేగుంట పట్టణ కేంద్రంలో ఓ మహిళకు తీవ్ర గాయాలు అయిన ఘటన, చేగుంట మండలం లో బుధవారం చోటుచేసుకుంది. పతంగి ఎగురవేస్తున్న సమయంలో చైనా మాంజా తగలడంతో చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన షేరి మన్నెమ్మ (57) కుడి కాలికి లోతైన గాయం ఏర్పడి అధిక రక్తస్రావం జరిగింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ పట్టణ కేంద్రాల్లో చైనా మాంజా వినియోగం కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పట్టణంలో చైనా మాంజా అమ్ముతున్న దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్ కు సన్మానం, డ్వాక్రా మహిళా సంఘాలు



**జనవరి 14 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం చందాయిపేట. నూతన గ్రామ పాలకవర్గాన్ని,గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సి ఏ, కవిత, వీఓ రమ్య, సంఘం అధ్యక్షులు బోనాల జ్యోతి ఆధ్వర్యంలో నూతన పాలక వర్గాన్ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, సాయిబాబా, సూరం రమ్య, మంగలి మమత, మంగలి అరుణ, చిట్టబోయిన సునీత, తాలూకా యాదమ్మ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నర్సాయిగూడెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.
మండల ప్రజలకు గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు.
ఎలాంటి చెడు సంఘటనలు జరగకుండా కుటుంబ సభ్యులతో పండుగ సంతోషంగా జరుపుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ అమ్మవారికి వైభవంగా బోనాలు సమర్పణ.

- ముఖ్యఅతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.
- వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం కసిరబోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసినారు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మకు యాదవ సంఘం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని దైవభక్తితో అమ్మవారికి బోనాలు సమర్పించినారు.
వచ్చిన భక్తులకు అన్నదానం కసిరబోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు.
మీడియాతో సిసి ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డిమాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి కే తమ్మ వారి కృపవలన గ్రామ ప్రజలు యాదవ సంఘం కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని మకర సంక్రాంతి శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామని అమ్మవారి కృప వలన గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరినారు భక్తులకు యాదవ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# మైనార్టీ స్మశాన వాటికకు భూమిపూజ

**జనవరి (14) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
-- ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరు
-- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి
నారాయణఖేడ్, జనవరి:
నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న మైనార్టీ స్మశాన వాటికకు ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ, ఎంపీ నిధుల కింద మైనార్టీ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చన్నారు.
ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మైనార్టీ షాదీఖాన నిర్మాణానికి రూ.50 లక్షల ప్రతిపాదన పంపించామని తెలిపారు. మున్సిపాలిటీలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పట్టణంలో లింక్ రోడ్ల ఏర్పాటుతో పాటు రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు.
పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు అమృత్ 2.0 పథకం ద్వారా రూ.12 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.2 కోట్లతో బోర్లు వేయడం ద్వారా నీటి సమస్యను తగ్గించామని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న నూతన కనెక్షన్లు ఇచ్చామని, నాలుగు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, 200 విద్యుత్ స్తంభాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖేడ్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, దారం శంకర్, మాజీ కౌన్సిలర్లు వివేకానంద, హన్మాండ్లు, మైనార్టీ నాయకులు రషీద్, తహేర్ అలీ, మైనోద్దీన్ ఖురేషి, సుబుర్, బారి, వాజీద్, అజీమ్, గౌస్ చిస్తీ, యునుస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరయ్యారు.















## పారుపల్లి గ్రామంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
పారుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దాతల సహకారంతో క్రీడల దాతలు: మస్కాపురం సంతోష్ గారు మరియు నల్లబోలు విజయ్ కుమార్ గారు క్రికెట్, వాలీబాల్ మరియు కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి దయ్యాల మాధవి శ్రీనివాస్ గారు ఉప సర్పంచ్ తవిటి మల్లారెడ్డి గారు వార్డ్ మెంబర్లు మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు గారు మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గారు తవిటి నర్సిరెడ్డి గారు లగ్గాని రంగయ్య గారు బిజ్జాల సోమరాజు గారు బొంగు కుమార స్వామి గారు బయ్యని నవీన్ గారు టోర్నమెంట్ ఆర్గనైజర్లు కిషన్ రెడ్డి, సతీష్,సోమరాజు,సాయిబాబా,నరేష్ ,తిరుపతి రెడ్డి,సురేష్ మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## అస్మిత సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో మెదక్ జిల్లా క్రీడాకారుల ప్రతిభ



**జనవరి 14 (సీ కే న్యూస్) చేగుంట :** హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఞూా), నాచారం వేదికగా నిర్వహించిన స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఇండియా (ూూ×) -- ఖేలో ఇండియా -- అస్మిత (ూూవీ×ూూ) సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు 11వ తేదీ నుండి 13 తేదీ మంగళవారం జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు,క్రీడాకారిణిలు 350 పైగా పాల్గొన్నారు.
ఈ ఛాంపియన్‌షిప్‌లో మెదక్ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించారు. సైనీ శిరీష,చిక్కుల మనోజ =ప్తవ్ప్తఎఱఎౖఖఱతీ విభాగంలో నాలుగవ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి భుజగేందర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. త్వరలో ఢిల్లీ నందు జరిగే జాతీయ అస్మిత యోగాసనా పోటీలో పాల్గొంటారనీ వారు తెలిపారు.
జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల మెదక్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముద్దుల సత్యనారాయణ మెదక్ ట్రైబల్ డిగ్రీ కళాశాల పిడి రంగీలా వర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత మంచినీళ్లు,ముగ్గుల పోటీ నిర్వహించి న సర్పంచ్ చిన్నం బీరప్ప

**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చిన్నం బీరప్ప గ్రామ ప్రజలకు ఉచిత మంచినీళ్లు అందించడమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేస్తానని గ్రామంలో ఉన్న సమస్య నా సమస్య భావిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని భోగి,సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీ నిర్వహించి మొదటి బహుమతి,రెండో బహుమతి ,మూడవ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్యాల స్వరాజలక్ష్మి , మాజీ ఎంపిటిసి మర్యాల వెంకటేష్, వార్డు మెంబర్లు ఆకుల పావని, గంధ మల్ల అయోధ్య, గంగాపురం పరమేశు, తీగల స్వప్న, రాంపాక నరసింహ, లోడి సునీత శ్రీకాంత్, చిన్నం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంగమ్మ బాలరాజ్, ఆంజనేయులు,మహేష్ ,నరేష్, రమేష్, సోమయ్య ,బిక్షపతి, అనిల్ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వలిగొండ ఎస్సైని శాలువాతో సన్మానం చేసిన షేక్ అజ్జు.



**(సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు షేక్ అజ్జు ఈరోజు మర్యాదపూర్వకంగా స్థానిక ఎస్సై యుగేందర్ సార్ ను కలుసుకొని శాలువాతో సన్మానం చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు ఆయన వెంట బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి పాల్గొన్నారు.

## కంచనపల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

కంచనపల్లి గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
మండల ప్రజలకు గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు.
ఎలాంటి చెడు సంఘటనలు జరగకుండా కుటుంబ సభ్యులతో పండుగ సంతోషంగా జరుపుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ అమ్మవారికి వైభవంగా బోనాలు సమర్పణ.

- ముఖ్యఅతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.
- వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం కసిరబోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసినారు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మకు యాదవ సంఘం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని దైవభక్తితో అమ్మవారికి బోనాలు సమర్పించినారు.

వచ్చిన భక్తులకు అన్నదానం కసిరబోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు.

మీడియాతో డి సిసి ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డిమాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ వారి కృపవలన గ్రామ ప్రజలు యాదవ సంఘం కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని మకర సంక్రాంతి శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు. యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామని అమ్మవారి కృప వలన గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరినారు .

భక్తులకు యాదవ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎలిమినేటి సురేష్,ఆవుల స్వామి, కసిర బోయిన మచ్చగిరి, రేఖ మచ్చ గిరి,జినుకల అశోక్, కసిర బోయిన నరసింహ, మంద్రి అంజయ్య, రెబ సత్యనారాయణ కోయగురి మధు పెద్దగొల్ల మంద్రి మచ్చ గిరి, యాదవ సంఘం కుటుంబ సభ్యులు యువ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం.

- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా.



**సి కే న్యూస్ జిల్లా ప్రతినిధి (సాయి కౌశిక్), జనవరి 14,** టేకులపల్లి మండల సిపిఐ కార్యాలయంలో బుధవారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ ఈనెల జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభకు వేలాదిగా కదిలి రావాలని. ఐదు లక్షల మందితో జరిగే ఈ సభకు మన అందరి కృషి ఉండాలని కోరారు. స్వతంత్ర ఉద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను ఈ ప్రాంతం నుంచి కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి గుగులోతు.రాంచందర్ అయిత శ్రీరాములు గుగులోతుశ్రీను లక్ష్మణ్ సోనీ.విజయ లక్ష్మి విజయ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి మహిళ ముగ్గుల పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలి.

- గ్రామ సర్పంచ్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- జడ్జ్మెంట్ గా :సిపిఐ మండల కార్యదర్శి దుసరి గోపాలరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రతి మహిళ ముగ్గులు వేసేటప్పుడు ముగ్గులో నైపుణ్యాన్ని పాటించాలి అని సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలో చిన్న మండవ గ్రామంలో సర్పంచ్ పర్స.రామచంద్రరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గులు పోటీలలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముగ్గు వేసేటప్పుడు రంగులు దిద్దే విధానంలో కానీ ముగ్గు వేసే విధానంలో గాని నైపుణ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ ముగ్గు వేసిన మహిళా విజేతగా నిలబడతారని ప్రతి ఒక్కరు ముగ్గులు పోటీల్లో పాల్గొంటారు కానీ అందులో కొందరు మాత్రమే విజయాన్ని సాధిస్తారని గెలుపోవటంలో సహజమని దీని ఎవరు కూడా బాధపడాల్సిన అవసరం లేదని తెలిపారు అందరికీ సంక్రాంతి భోగి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ, తుపాకులు. సైదులు, గ్రామ ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, మన తెలంగాణ రిపోర్టర్ పెరిక. నందు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పంజాల ఐలయ్య గౌడ్, మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి వెంకటేష్ (మాస్) తల్లి ఎలిమినేటి లక్ష్మి గారు, గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు ఈరోజు దశదినకర్మ సందర్భంగా వారివారి కుటుంబ సభ్యులకు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గారు పరామర్శించి తమ వంతుగా ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, వార్డు మెంబర్లు గడ్డం సతీష్ గౌడ్ రాగటి మత్స్యగిరి గౌడ్, అఖిలపక్ష నాయకులు సోలిపురం అరుణ గజరాజు కాశీనాథ్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, గుండె గాని సత్తయ్య గౌడ్, అబ్బ సాయిలు, బండారి సత్యనారాయణ, ఎండి అజీమ్, గర్దాసు లింగయ్య నాతి స్వామి గౌడ్ రంగ సత్యనారాయణ గౌడ్ నాతి రాజు గౌడ్ మాద సత్తయ్య గౌడ్ బూడిద వెంకటేష్ గౌడ్ గట్టు శంకర్ ఎండి అహ్మద్ పంజాల రాజు మరియు గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు

# తిరుమలాపురం గ్రామంలో మొక్కల నర్సరీలో భూమి పూజ చేసిన సర్పంచ్ వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో మొక్కల నర్సరీ లో భూమి పూజ చేసి మొక్కల పెంపకం కార్యక్రమం గురించి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా కేసీఆర్ హయాంలో, 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమం ద్వారా నర్సరీల ఏర్పాటుకు, మొక్కల పెంపకానికి పెద్దపీట వేసింది; దీనిలో భాగంగా గ్రామస్థాయిలో 'వన్ విలేజ్, వన్ నర్సరీ' విధానంతో నర్సరీలను ఏర్పాటు చేసి, లక్షలాది మొక్కలను సిద్ధం చేయడంతోపాటు, నర్సరీల నిర్వహణకు నియంత్రణ చట్టాలను (2017 చట్టం) తీసుకొచ్చి పచ్చదనాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి గ్రామానికి ఒక నర్సరీ (సుమారు 3000 మొక్కలను పెంచే విధంగా గ్రామ పంచాయతీలు ఒక నర్సరీని ఏర్పాటు చేసుకొని లక్ష్యంగా పెట్టుకుని, దానిని విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ నర్సరీల నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలు అప్పగించారు. ఉపాధి హామీ పథకం నిధులను వీటి కోసం వినియోగిస్తున్నారు. మొక్కల లభ్యత ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలు, నీడను ఇచ్చే మొక్కలు, పూల మొక్కలు మరియు ఔషధ మొక్కలను ఈ నర్సరీలలో పెంచుతున్నారు. ప్రజలు తమకు కావలసిన మొక్కలను ఇక్కడి నుండి ఉచితంగా పొందేవీలుంది.

గ్రీన్ బడ్జెట్నర్సరీల నిర్వహణ మరియు మొక్కల సంరక్షణ కోసం ప్రతి గ్రామ పంచాయతీ బడ్జెట్‌లో 10% నిధులను 'గ్రీన్ బడ్జెట్ణ గా కేటాయించడం తప్పనిసరి చేశారు.

వన సేవకులు నర్సరీలలో మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణ కోసం ప్రత్యేకంగా 'వన సేవకులను' నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, గోగుల నరసింహారావు, గోద రవీందర్, గోదా వీరబాబు, మడిపల్లి సైదులు, మడుపల్లి మంగరావు, మడిపల్లి కోటయ్య,బండి సైదులు, బండి గోపీనాథ్, చింతల రామకృష్ణ, మరీదు మధు,సూర్నాకంటి వెంకయ్య సూర్నాకంటి రాములు మేట్ మడిపల్లి రామకృష్ణ పాల్గొన్నారు

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షే క్ అజీజ్ :**

మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఖ౦= ఫౌండేషన్ చైర్మన్ ఁ దీ=ా పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల్లో భాగంగా ఈ రోజు బోగి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ విప్ ఁ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు...

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, శివాజీ యువజన మండలి అధ్యక్షులు ఁ ఉపసర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మండల దీ=ా అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,మండల బీజేపీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,

బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య వార్డు సభ్యులు రంగ సంధ్యారాణి శ్రీనివాస్,నోముల రజిత యాదగిరి, పైల్ల ప్రసన్న ప్రశాంత్, లోడి శ్రీనివాస్,గట్టు విశాల్, రాగటి మచ్చగిరి, కొంగరి పుష్పలత పరుషరాములు,బూడిద శేఖర్,ఎలగందుల సైదులు,అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి,తొౖర విష్ణు,కోరే బిక్షపతి,సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,లోడి శ్రీను,బొబ్బల ఇంద్రారెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి,నాతి రాజు,రంగ స్వామి శివాజీ యువజన మండలి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు,పత్రిక విలేకర్లు తదితరులు పాల్గొన్నారు...

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నేరడ గ్రామం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు మదు పల్లి భాస్కర్ ప్రచురించిన మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర క్యాలెండర్ ను నేరడ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకెన నాగేశ్వర్ రావు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ గ్రామ కాంగ్రెస్ నాయకులు చెవుల తిరపతి రావు , కోట నాగేష్ , ఉపసర్పంచ్ కోట బాలయేసు,పెరిక నందు,పఠాన్ సొందు, కోట నాగేష్ పెరిక నందు లు పాల్గొన్నారు .

# జగన్నాథపురం పంచాయతీ కార్యాలయము నందు గృహ జ్యోతి పథకం లబ్దిదారులకు డిప్యూటి సీఎం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షల సందేశ కార్డుల పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు లిశ్రీ మల్లు భట్టి విక్రమార్క సందేశం తో ముద్రించిన కార్డుల పంపిణి కార్యక్రమని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగామత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో గ్రామ ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం పూర్తిగా తగ్గిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి కొనసాగుతుందని మహిళలకు ఉచిత బస్సు, పేద ప్రజలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, 108, ఉచిత పథకాలను ప్రజా పాలన చేస్తుందని తెలియజేశారు. మన నియోజకవర్గంలోని భట్టి విక్రమార్క గారు రోడ్లు,పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇందిరా డైరీ ని ప్రారంభించారు.ప్రతి ఒక్క మహిళ స్వయంగా ఎదగాలని ఆలోచన చేస్తున్నారు ప్రతి ఒక్కరు అభివృద్ధిలో కొనసాగాలని తెలియజేశారు. ఈ పథకల వల్ల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజారంజకా పథకాలు ప్రభుత్వం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో... విద్యుత్ అధికారులు,గ్రామ సర్పంచ్ తాళ్ళూరి సప్న, ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, వార్డ్ సభ్యులు, లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు,

# పాతర్లపాడు లో ఘనంగా భోగి మంటలు...

భోగి నుంచి సంక్రాంతి వరకు ఉత్సాహ వాతావరణం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** పాతర్లపాడు గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద భోగి పండుగ సందర్భంగా భోగిమంటలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి శేషయ్య, తాళ్లూరి బాలాజీ, గుర్రం రామారావు, ఆలస్యం శ్రీనివాసరావు, తాళ్లూరి సాయిరాం, తాళ్లూరి శేఖర్ రావు, మందపూడి సతీష్ తో పాటు గ్రామ ఆడపడుచులు పాల్గొని సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వెలిగించారు. పండుగ వాతావరణంతో గ్రామం ఉత్సాహంగా మారింది. భోగి మంటల కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతను ప్రతిబింబించిందని పాల్గొన్న వారు తెలిపారు.

# పొలంపల్లి గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- ఉప సర్పంచ్ సత్య గౌడ్
- మాజీ సర్పంచ్ మల్లేశం



**జనవరి 14 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల ప్రజలకు పోలంపల్లి గ్రామ ప్రజలకు నూతన ఉప సర్పంచ్ సత్య గౌడ్ మాజీ సర్పంచ్ మల్లేశం, పోలంపల్లి గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ

లిగత ఏడాది మీ కష్టాలు భోగిమంటల్లో బూడిద కావాలి, ఈ కొత్త క్రాంతి మీఇంటింటా వెలుగులు నింపాలని ఆశిస్తున్న, అలానే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలంపల్లి గ్రామంలో పి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించనున్నారు, టోర్నమెంట్ కు సహకరిస్తున్న వారు, నూతన ఉప సర్పంచ్ సత్య గౌడ్, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారు, కొండి మల్లేశం, టప్ప మేనక భాస్కర్, టప్ప దుర్గయ్య, కొండి లక్ష్మణ్, టప్ప బానుచందర్, నూతన వార్డు సభ్యులు, స్వప్న, మౌనిక, ప్రవీణ్, రాజు, కళ్ళమ్మ, చంద్రశేఖర్ గౌడ్, వీరి సాయ సహకారలతో ఈ క్రికెట్ టోర్నమెంట్ గురువారం జరగనుంది, మొదటి విజేతకు, 3000, వెలు బహుమతి, రెండో విజేతకు,2000,వెలు అందించనున్నారు,

# నాగులవంచలో గోదా-రంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవం...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో గోదా రంగనాథ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య తిరు కళ్యాణ కార్యక్రమం కొనసాగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కంచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్.

గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో సర్పంచి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరపాక సుధాకర్ మరియు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు.

బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో సంఘం గ్రామంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా మండల ప్రజలు సంఘం గ్రామ ప్రజలు మంచి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని.
మీడియా ద్వారా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...


- సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్...
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**పెబ్బేరు జనవరి14 (సి కే న్యూస్)...** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.పెబ్బేరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంఖుస్థాపన చేశారు.మంత్రులతో పాటుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పెబ్బేరు పట్టణంలో రూ.15 కోట్లతో వివిధ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, మరియు జంక్షన్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా పెబ్బేరు పట్టణంలో రూ.1.20 కోట్లతో చేపట్టనున్న స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.పెబ్బేరు బస్టాండ్ లో రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పెబ్బేరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 2000 టన్నుల సామర్థ్యం గల గోదామును ప్రారంభించారు.అనంతరం పెబ్బేరు పట్టణంలో రూ.1.75 కోట్లతో 40 కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పెబ్బేరు మండల పరిధిలో నూతనంగా నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం
తోమాలపల్లి గ్రామ శివారులో రూ.1.76 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు.అదేవిధంగా, రూ.1.87 కోట్లతో ఘనపురం మండలం అల్మాయిపల్లి,రూ.2.05 కోట్లతో పెద్దమందడి మండలం మంగంపల్లిలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను కూడా ఇక్కడి నుంచే ప్రారంభించారు.ఈ సందర్భంగా విలేకరులతో మంత్రులు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహ ఏర్పాటు





**విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ సన్నాహాల పై విమర్శలెందుకు?.**

**అమరావతి: (సి కే న్యూస్)జనవరి 14:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.
ఎన్టీఆర్ అతిపెద్ద విగ్రహంతో పాటు తెలుగు వైభవం-తెలుగు తేజం పేరిట స్మృతివనం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ 8 వ తేదీ న మీడియాకు వెల్లడించారు.
ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ. 1,750 కోట్లు వ్యయం కానున్నట్లు తెలిపారు. నారాయణ ప్రకటన తర్వాత, అన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఇప్పుడు అంత ఎత్తయిన విగ్రహం అవసరమా అనే వాదనలు విభిన్న వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. పనుల పర్యవేక్షణకు మంత్రులతో సబ్‌కమిటీ: ఆంధ్రప్రదేశ్‌లో 2024 లో కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే, గుజరాత్ లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో రాజధాని అమరావతి లోని నీరుకొండ గ్రామంలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు విగ్రహం డిజైన్లు పరిశీలించి ఫైనలైజ్ చేసేందుకు క్యాబినెట్ సబ్ కమిటీని నియమించారు. మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈక్రమం లోనే మంత్రి నారాయణ నిరుడు ఏప్రిల్ లో అధికారులతో కలిసి గుజరాత్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రం యొక్క డీపీఆర్ తయారీకి రూ.11 కోట్లు: ఈ విగ్రహ నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్)ను తయారు చేసేందుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీఎల్) 2025 మే నెలలో టెండర్లను పిలిచింది. షీలాడియా అసోసియేట్స్ అనే సంస్థ రూ. 11 కోట్లకు కోట్ చేయడంతో ఈ డీపీఆర్ పనులను గతేడాది ఆ సంస్థకు ఏడీసీఎల్ అప్పగించినట్లు ప్రస్తుతం ఎన్టీఆర్ విగ్రహం ప్రాజెక్టు బాధ్యతలు చూస్తున్న అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏజీఐసీఎల్) సంస్థ ప్రతినిధులు చెప్పారు. షీలాడియా అసోసియేట్స్ సంస్థ, ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించిన కొన్ని నమూనాలను తయారు చేసిన నేపథ్యంలో వాటిని పరిశీలించేందుకు ఈ ఏడాది జనవరి 8 న సచివాలయంలో క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది, ఈ నమూనా డిజైన్లను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ విగ్రహం ఎత్తు, వ్యయం తదితర సమాచారంతో పాటు ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. విగ్రహంతో పాటుగా తెలుగు సంస్కృతి, కళలు, సాహిత్యానికి సంబంధించిన విశేషాలతో కూడిన ఒక స్మృతివనం అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సబ్ కమిటీ సమావేశంలో విగ్రహం డిజైన్, స్థలం, నిర్మాణ ప్రణాళికల పై వివరంగా చర్చించామని కమిటీ సభ్యుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. నమూనా విగ్రహం కొలతలు, భంగిమ సహా విగ్రహ వివరాల పై సీఎం చంద్రబాబు తో చర్చించాక తుది డిజైన్‌ను ఖరారు చేస్తామని తెలిపారు. ఆ తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభ మవుతాయని చెప్పారు. మొదట్లో నీరుకొండ పై ఒక్క ఎన్టీఆర్ విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేయాలని భావించారని, ఇప్పుడు ప్రాజెక్టును మరింతగా విస్తరించారని, అందు వలన ఖర్చు పెరిగిందని అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) ఎండీ శ్రీనివాస్ అన్నారు. నీరుకొండ రిజర్వాయర్‌ను అభివృద్ధి చేయడంతో పాటు రిజర్వాయర్ చుట్టూ ఉన్న 167 ఎకరాల స్థలాన్ని పర్యటకంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు.
అందుకే ప్రాజెక్టు వ్యయం రూ.1,750 కోట్లకు పెరిగిందన్నారు. రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాలు, చుట్టూ ఉన్న స్థలంలో తెలుగు భాష పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఆంధ్రుల సంస్కృతి, తెలుగు వారి సొంత మైన కూచిపూడి, జానపదనృత్యాలు, తోలుబొమ్మలాటలను పునరుజ్జీవింపజేసేలా అక్కడ స్మృతివనం అభివృద్ధి చేస్తాం. మొత్తంగా ఆ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని శ్రీనివాస్ తెలిపారు.
కాగా, సర్వే నెంబర్ 484 లోని సుమారు 175.75 సెంట్ల విస్తీర్ణంలో కొండ ఉంటుందని మంగళగిరి తహసీల్దార్ దినేష్ తెలిపారు. దివంగత ఎన్టీఆర్ పై అందరికీ గౌరవం ఉందని, కానీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆయన విగ్రహం పేరిట రూ.1,750 కోట్లు ఖర్చు చేయడం ప్రజాధనాన్ని వృథ చేసినట్లేనని గుంటూరుకు చెందిన వైద్యుడు, ఆలిండియా వెనుకబడిన తరగతుల సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. ఇలాంటి భారీ విగ్రహాలను ప్రభుత్వ డబ్బులతో ఏర్పాటు చేయడాన్ని సుప్రీం కోర్టు కూడా వ్యతిరేకిస్తోంది. ఇటీవల తమిళనాడులో ఎంజీఆర్ విగ్రహ ఏర్పాటు ను సుప్రీం కోర్టు అడ్డుకుంది. అంతెందుకు ఇదే చంద్రబాబు నాయుడు గతంలో గుజరాత్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ విగ్రహం ఏర్పాటు చేయడం పై ప్రధాని మోదీ ని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబే కాదు టీడీపీ ఎంపీలు కూడా లోక్‌సభలో భారీ విగ్రహాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు అని ఆయన అన్నారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. రూ. 1500 కోట్లు ఉంటే రాజధాని అమరావతికి ఖర్చు చేసుకుంటామని టీడీపీ ఎంపీలు గత లోక్‌సభ సమావేశాల్లో వ్యాఖ్యానించిన వీడియోలు ఇప్పటికీ సోషల్ మీడియాలో ఉన్నాయి. ఇప్పుడు ఏకంగా అన్ని వందల కోట్లతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదు. ఆ డబ్బులతో ఎన్టీఆర్ పేరిట ప్రభుత్వ ఆస్పత్రులు కట్టొచ్చు. సేవారంగంలో ప్రజలకు ఉపయోగపడే వేరే పనులు చేయవచ్చు అని డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. ఓ పక్క రాజధాని నిర్మాణానికి డబ్బుల్లేవంటూ విదేశాల నుంచి రుణాలు తెస్తున్న చంద్రబాబు ప్రభుత్వం, ఎన్టీఆర్ విగ్రహానికి రూ.1,750 కోట్లు ఖర్చు చేయడం సరికాదని రాజధాని అమరావతి ప్రాంత సీపీఎం కార్యదర్శి రవి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ పై మాకు వ్యతిరేకత లేదు ఆయనంటే గౌరవమే. కానీ ఇలాంటి చర్యలతో ఎన్టీఆర్ విగ్రహం వద్దు అనే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురావద్దు అని రవి వ్యాఖ్యానించారు.
ఈ వాదనలను మంత్రి అనగాని సత్యప్రసాద్ తోసిపుచ్చారు. తెలుగు జాతి పౌరుషానికి, గౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ విగ్రహం కోసం ఎంతైనా ఖర్చు చేయొచ్చని అన్నారు.

# పాలక్ పనీర్ కు వివక్ష.. రూ.1.8 కోట్లు ఫైన్ వేసిన కోర్ట్

**అమెరికా:, సి కే న్యూస్ జనవరి 14:** అది సాధారణ లంచ్ బ్రేక్, మైక్రోవేవ్‌లో భోజనం వేడి చేసుకోవాలన్న చిన్న ఆలోచన వారిది. కానీ అదే సంఘటన ఇద్దరు భారతీయ విద్యార్థుల జీవితాలను మలుపు తిప్పింది. అమెరికా లోని అగ్ర విశ్వవిద్యాలయంలో ఎదురైన జాతి వివక్ష మరోసారి తెల్ల జాతి అహంకారాన్ని గుర్తు చేసింది. పాష్ కల్చర్ ఉండే అగ్రరాజ్యంలో జరుగుతున్న అవమానల పై భారతీయ విద్యార్థుల న్యాయ పోరాటానికి దారి తీసింది. రెండేళ్ల పాటు సాగిన న్యాయపోరాటంలో చివరకు వారు విజయం సాధించారు. ఫలితంగా వారికి ఏకంగా 2 లక్షల డాలర్ల (దాదాపు రూ.1.8 కోట్లు) పరిహారం లభించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆదిత్య ప్రకాశ్, పశ్చిమ బెంగాల్ కు చెందిన ఊర్మి భట్టాచార్య, వీరిద్దరూ 2022 లో అమెరికా లోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడోలో పీహెచ్‌డీ కోసం రీసెర్చ్ ప్రారంభించారు. అయితే 2023 సెప్టెంబర్‌లో చోటు చేసుకున్న ఒక ఘటన వారి విద్యా జీవితాన్నే తారుమారు చేసింది. స్టాఫ్ క్యాంటీన్‌లో పాలక్ పనీర్‌ను వేడి చేసుకునేందుకు వెళ్లిన ఆదిత్యను అక్కడి సిబ్బంది అడ్డుకున్నారు. ఈ ఆహారం నుంచి భరించలేని వాసన వస్తోంది, ఇక్కడ వేడి చేయొద్దు అంటూ నిరాకరించారు. ఈ మాటలు ఆదిత్యను తీవ్రంగా కలచివేశాయి. ఈ ఘటన పై ఆదిత్య, ఊర్మి కలిసి యూనివర్సిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. కానీ అటువైపు నుంచి స్పందన రాలేదు. ఆ తర్వాత కూడా ఆసియా ఆహారం పై వివక్షపూరిత వ్యాఖ్యలు కొనసాగుతూనే ఉన్నాయి, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. ఊర్మిని కారణం చెప్పకుండా టీచింగ్ అసిస్టెంట్ బాధ్యతల నుంచి తొలగించడం, వారి మాస్టర్స్ డిగ్రీలను ఇవ్వడానికి విశ్వవిద్యాలయం నిరాకరించడం వివాదాన్ని మరింత రెచ్చగొట్టింది. దీంతో చివరకు ఇద్దరూ న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. కొలరాడో డిస్ట్రిక్ట్ కోర్టులో సివిల్ కేసు దాఖలు చేశారు. విచారణ ప్రారంభ మైన తర్వాత యూనివర్సిటీ వెనక్కి తగ్గింది. కోర్టు వెలుపల సెటిల్ మెంట్‌కు అంగీకరించి, ఇద్దరు విద్యార్థులకు కలిపి 2 లక్షల డాలర్ల పరిహారం, అలాగే వారి మాస్టర్స్ డిగ్రీలను మంజూరు చేయడానికి ఒప్పుకుంది. దీంతో రెండేళ్ల న్యాయపోరాటానికి ముగింపు పలికింది. ఈ ఘటన తాజాగా వెలుగు లోకి రావడానికి కారణం ఊర్మి భట్టాచార్య చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్. తినే ఆహారం విషయంలో స్వేచ్ఛ కోసం కూడా పోరాడాల్సి వచ్చింది. ఇది కేవలం భోజనం గురించి కాదు, మన ఆత్మగౌరవం గురించి అంటూ ఆమె రాసిన మాటలు నెట్టింట వైరల్ అయ్యాయి.

# రూ. 4 లక్షల కోట్లకు దేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు



**హైదరాబాద్ :** 2025లో మనదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్ల మార్కును దాటాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఈ ఏడాది నాలుగు సెమీకండక్టర్ తయారీ ప్లాంట్లు ఉత్పత్తిని ప్రారంభిం చడం ద్వారా ఇవి మరింత పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో దీని గురించి పోస్ట్ చేసిన మంత్రి, ఎగుమతులు పెరగడంతో పెద్ద ఎత్తున ఉద్యోగాలను సృష్టి జరిగిందని, విదేశీ మారక ద్రవ్య ఆదాయాన్ని పెంచిందని అన్నారు. 2025లో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఉద్యోగాలను, విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకువచ్చాయి. నాలుగు సెమీకండక్టర్ ప్లాంట్లు వాణిజ్య ఉత్పత్తిలోకి రావడంతో 2026లో కూడా ఇదే ఊపు కొనసాగుతుందని వెల్లడించారు. అధికారిక అంచనాల ప్రకారం, 2024-25లో దాదాపు రూ.11.3 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి జరిగింది. ఇందులో ఎగుమతుల విలువ దాదాపు రూ.3.3 లక్షల కోట్లుగా ఉంది. ఈ రంగం ప్రస్తుతం 25 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీలో ఎక్కువ భాగం మొబైల్ ఫోన్లే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు పేరొన్నాయి. గతేడాది మన్దేశం నుంచి ఐఫోన్ ఎగుమతులు రూ. 2.03 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది అంతకుముందు 2024లో నమోదైన రూ. 1.1 లక్షల కోట్ల కంటే దాదాపు రెట్టింపు అని మంత్రి పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలో మొబైల్ ఫోన్ ఉత్పత్తి 75 బిలియన్ డాలర్ల(రూ. 6.77 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తన నివేదికలో ప్రస్తావించింది. వీటిలో 30 బిలియన్ డాలర్ల(రూ. 2.70 లక్షల కోట్ల) ఎగుమతులు ఉన్నాయి.

## భారత జీడీపీ వృద్ధి అంచనాలను అప్‌గ్రేడ్ చేసిన ప్రపంచ బ్యాంకు




వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత వృద్ధి అంచనా లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో అంచనా వేసిన 6.3 శాతంగా అంచనా వేసింది. ప్రస్తుతం దీన్ని 6.5 శాతానికి సవరిస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును కొనసాగిస్తుంది. అమెరికాకు పంపే కొన్ని ఎగుమతులపై అధిక సుంకాలు ఉన్నప్పటికీ, ఇది భారత వస్తువుల ఎగుమతుల్లో దాదాపు 12 శాతం వాటాయే ఉంది. ప్రధానంగా దేశీయ డిమాండ్‌లో బలమైన ఊపు, గతంలో ఊహించిన దానికంటే అధిక స్థిరమైన ఎగుమతుల ద్వారా ప్రతికూల ప్రభావాలను భారత్ అధిగమిస్తుందని ప్రపంచ బ్యాంకు తన తాజా గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గితే భారత వృద్ధి అంచనా మరింత మెరుగుపడుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. కొన్ని వాణిజ్య సమస్యలకు పరిష్కారం లభించడం, అమెరికా సుంకాలను పాక్షికంగా ఉపసంహరించుకుంటే, భారత ఎగుమతులు ఊహించిన దానికంటే వేగంగా పెరగవచ్చు. వాణిజ్య అడ్డంకులను తగ్గించడానికి దేశాల మధ్య చర్చలు మరింత విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా సహాయపడతాయి. తద్వారా వ్యాపార, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుంది, దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో అధిక వ్యయం, అధిక పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

# వ్యవస్థలు వైఫల్యం చెందిన వేళ..




**హైదరాబాద్** గల్ఫ్ దేశంలో మృతి చెందిన ఓ కార్మికుడి మృతదేహాన్ని భారత్‌కు తరలించేందుకు అయ్యే ఖర్చును భరించలేమని కంపెనీ యాజమాన్యం, అలాగే ఇండియన్ ఎంబసీ కూడా చేతులెత్తేసిన పరిస్థితిలోఁ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి ఆ వ్యయాన్ని పూర్తిగా భరించిన అరుదైన మానవీయ ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లా, నవీపేట మండలం యామ్చా గ్రామానికి చెందిన గొల్ల అబ్బులు (తొగరి అబ్బయ్య) అనే 40 ఏళ్ల కార్మికుడు, నాలుగు నెలల క్రితం ఓమాన్ దేశంలోని సలాలా ప్రాంతంలో ఒక క్లీనింగ్ కంపెనీలో పని చేయడానికి వెళ్లాడు. యాజమాన్యం వైఖరి నచ్చక కంపెనీ నుంచి బయటకు వెళ్లిన కొంతకాలానికే, డిసెంబర్ 14న ఇబ్రి ప్రాంతంలో మృతి చెందాడు. అనుమతి లేకుండా కంపెనీ నుంచి వెళ్లిన కార్మికులను అక్కడి చట్టాల ప్రకారం 'ఖల్లివెల్లి' (అక్రమ నివాసి)గా పరిగణించడంతో, వారికి లభించాల్సిన కొన్ని హక్కులు, సౌకర్యాలు రద్దవుతాయి.

ఈ నేపథ్యంలో, "అబ్బులు, కంపెనీ నుంచి వెళ్లిపోయాడు కాబట్టి అతనితో మాకు సంబంధం లేదు" అంటూ మృతదేహం తరలింపు ఖర్చును భరించబోమని కంపెనీ యాజమాన్యం స్పష్టం చేసింది. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ (ఐసీడబ్ల్యూఎఫ్) నుంచి సహాయం అందిస్తారు. అయితే నిధుల కొరత ఉందని పేర్కొంటూ, మృతదేహం తరలింపుకు రూ.1.50 లక్షలు చెల్లించాలని మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారి ఒకరు కుటుంబానికి ఫోన్ చేసి తెలిపారు. ఆ మొత్తాన్ని చెల్లించలేని పరిస్థితిలో ఓమాన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో మృతుడి భార్య తొగరి చిన్న సావిత్రి తన కుమారుడు సంజయ్, యామ్చా గ్రామ సర్పంచ్ బేగారి సాయిలుతో కలిసి మంగళవారం (13.01.2026) హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. తన భర్త పార్థివదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చును సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయాలని ఆమె వేడుకున్నారు. కాగా ఆమె ఇదివరకే డిసెంబర్ 29న మెయిల్ ద్వారా సీఎంఓ కు వినతిపత్రం పంపారు. దీనికి స్పందనగా జీఏడి ఎన్నారై విభాగం ఇండియన్ ఎంబసీకి వైర్ మెసేజ్ పంపింది. ఇదిలా ఉండగా, అబ్బులు చిన్నాపూర్ కు చెందిన ఒక గల్ఫ్ సబ్ ఎజెంట్ కు రూ.1.20 లక్షలు చెల్లించి ఓమాన్ కు వెళ్ళాడు. ఎమిగ్రేషన్ క్లియరెన్స్ మాత్రం అస్సాం రాజధాని గౌహతి లోని ఒక రిజిస్టర్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా జరిగింది. ప్రవాసీ భారతీయ బీమా యోజన (పిబిబివై) అనే రూ.10 లక్షల విలువైన ప్రమాదం బీమా పాలసీ కూడా జారీ అయింది. వలస కార్మికుడు విదేశాల్లో మరణించినప్పుడు మృతదేహాన్ని తరలించేందుకు అయ్యే ఖర్చును ప్రవాసీ పాలసీ ద్వారా పొందే అవకాశాన్ని మస్కట్ లోని ఇండియన్ ఎంబసీ ఎందుకు వినియోగించలేదన్నది పెద్ద ప్రశ్న. చట్ట ప్రకారం శవాన్ని తరలించే బాధ్యత రిక్రూటింగ్ ఏజెన్సీ తీసుకోవాలి. సమస్య 'మదద్' పోర్టల్ లో నమోదు అయిన తర్వాత కూడా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ విషయం గురించి సరిగా పట్టించుకోలేదని స్పష్టం అవుతున్నది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, కమిటీ సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి, ప్రవాసీ ప్రజావాణి వాలంటీర్ మహమ్మద్ బషీర్ అహ్మద్ ఈ అంశాన్ని సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన డా. చిన్నారెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రిని ఆదేశించారు.

**చలించిన ఐఏఎస్ అధికారిణి**

ఇదే అంశాన్ని సీఎం ప్రజావాణి నోడల్ అధికారి, ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్‌కు వివరించగా, పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని వెంటనే స్పందించారు. ఓమాన్‌కు వెళ్లిన మూడు నెలలకే అబ్బులు మృతి చెందడం, నెలరోజులుగా ఆసుపత్రి శవాగారంలో మృతదేహం ఉండిపోవడం, భర్త పార్థివదేహం కోసం గ్రామం నుంచి హైదరాబాద్ వరకు వచ్చి మొరపెట్టుకున్న భార్య పరిస్థితి ఆమెను చలింపజేసింది. ఫలితంగా, ఓమాన్ నుంచి మృతదేహాన్ని భారత్‌కు తరలించేందుకు అవసరమైన రూ.1.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కొన్ని గంటల వ్యవధిలోనే చెక్కుగా జారీ చేసి మృతుడి భార్య చిన్న సావిత్రికి అందజేశారు. ఓమాన్‌లో ఇండియన్ ఎంబసీ గుర్తింపు పొందిన ఇండియన్ సోషల్ క్లబ్ తెలంగాణ విభాగం అధ్యక్షులు గుండేటి గణేష్ ఈ వ్యవహారంలో సమన్వయం చేస్తూ సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ మానవీయ సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బోధన్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డిని మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ బెగారి సాయిలు, మంద భీంరెడ్డి తదితరులు ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన మానాల మోహన్ రెడ్డి, అనిల్ ఈరవత్రి, నాగేపూర్ మహిపాల్ రెడ్డికి వారు కృత్ఞతలు తెలిపారు.

## 44.89 లక్షల పీవీల టోకు విక్రయాలు



వాహన కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహ న (పీవీ-కార్లు, జీపులు, వ్యాన్లు) సరఫరాలు 2025 లో 44,89, 717కు చేరా యని తయారీదార్ల సమాఖ్య సియామ్ మంగళవారం వెల్లడించింది. 2024లో సరఫరా అయిన 42,74, 793 వాహనాల కంటే ఇవి 5% ఎక్కువ. జీఎస్‌టీ రేట్లు తగ్గడం, పండగ సీజన్‌లో బలమైన అమ్మకాల వల్ల, ఒక క్యాలెండర్ ఏడాదిలో 2025 రికార్డు సృష్టించిందని పేర్కొంది. 'భారతీయ వాహన పరిశ్రమకు గత ఏడాది మైలురాయిగా నిలిచింది. తొలి అర్ధ భాగంలో స్తబ్దుగా కనిపించిన పరిశ్రమ, సరఫరా సవాళ్లను ఎదుర్కొంది. ఆదాయపు పన్ను ఉపశమనం, రెపో రేటు కోతలు, జీఎస్‌టీ 2.0 వంటి బహుళ నిర్మాణాత్మక సంస్కరణలతో .. వాహనాలకు సానుకూల గిరాకీ వాతావరణం ఏర్పడింద'ని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర వెల్లడించారు. స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, అందుబాటు ధరలు, విధాన మద్దతుతో 2026లో కూడా పరిశ్రమ సానుకూల ధోరణిలో పయనించే అవకాశం ఉందని అంచనా వేశారు.

## వినియోగదారులకు క్షమాపణలు తెలిపిన నెస్లె సిఇఒ



30కి పైగా దేశాలు కొన్ని బ్యాచ్‌ల శిశు పోషకాహార ఉత్పత్తులను వెనక్కిపంపడంపై నెస్లె సిఇఒ పిలిప్ నవ్రాటిల్ వినియోగదారులకు క్షమాపణలు తెలిపారు. పరిస్థితిని వివరించే ముందు, తల్లిదండ్రులు, శిశుసంరక్షకులు మరియు వినియోగదారులకు కలిగించిన ఆందోళన, అంతరాయానికి క్షమాపణలు కోరుతున్నాను అని కంపెనీ వీడియోలో నవ్రాటిల్ పేర్కొన్నారు. వెనక్కి పంపిన ఉత్పత్తులను ఇప్పుడు ప్రకటించనున్నట్లు తెలిపారు. వాంతులు, వికారానికి కారణమయ్యే విషపూరిత రసాయనాలు ఉన్నందున శిశు ఉత్పత్తులను పలు యూరోపియన్ యూనియన్ దేశాలు, ఆస్ట్రేలియా,బ్రెజిల్, చైనా, మెక్సికో మరియు దక్షిణాఫ్రికా సహా సుమారు 37 దేశాలు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా వెనక్కి పంపిన ఉత్తత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోవడం లేదా విక్రయించడం లేదని నెస్లె స్పష్టం చేసింది. ప్రతి ఉత్పత్తిని స్థానికంగా తయారు చేస్తామని పేర్కొంది

## రష్యా ఇంధన దిగుమతుల్లో మూడో స్థానానికి భారత్

: రష్యా నుంచి శిలాజ ఇంధనాల కొనుగోలుదార్లలో భారత్ మూడో స్థానానికి పరిమితమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ప్రభుత్వ చమురు రిఫైనరీలు, రష్యా నుంచి దిగుమతులు తగ్గించడం ఇందుకు నేపథ్యమని మేధో సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్(సీఆర్ఈఏ) పేర్కొంది. డిసెంబరులో భారత్ మొత్తం మీద 2.3 బిలియన్ యూరోల (సుమారు రూ.24,150 కోట్లు) విలువైన ముడిచమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. నవంబరు దిగుమతులు 3.3 బి. యూరోలు కావడం గమనార్హం. 2.6 బి. యూరోల విలువైన రష్యా ముడిచమురు కొనుగోళ్లతో, తుర్కియే రెండో స్థానాన్ని భర్తీ చేసింది. రష్యా చమురు కొనుగోలులో చైనా అగ్రగామిగా కొనసాగుతోంది. రష్యా అగ్రగామి 5 సంస్థలకు వచ్చిన ఎగుమతి ఆదాయాల్లో, చైనా వాటా 48% (6 బిలియన్ యూరోలు) కావడం గమనార్హం. రష్యా నుంచి భారత్ కొనుగోళ్లలో చమురు వాటా 78 శాతంగా ఉంటోంది. దీని విలువ 1.8 బి. యూరోలు(దాదాపు రూ.18,900 కోట్లు). తర్వాతి స్థానాల్లో బొగ్గు(424 మి. యూరోలు), చమురు ఉత్పత్తులు (82 మి. యూరోలు) ఉన్నాయి.

## మ్యాన్ హోల్స్, మురుగు కాలువలను క్లీన్ చేసే రోబోట్

పారిశుధ్య కార్మికులు మురుగు కాలువల్లోకి దిగి ప్రాణాలను కోల్పోకుండా ఉండేందుకు ఇద్దరు విద్యార్థినిలు అద్భుత ఆవిష్కరణ చేశారు. మ్యాన్ హోల్స్, మురుగు కాలువల లోపలికి వెళ్లి వాటిని శుభ్రం చేసి తనిఖీ చేయగల రోబోట్‌ను అభివృద్ధి చేశారు. వారే ఛత్తీస్‌ఘ్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన కవితా సాహు, అంజలి చౌహాన్. ఈ అద్భుత ఆవిష్కరణ చేపట్టినందుకుగానూ కవితకు రాష్ట్రపతితో విందు చేసే అవకాశం వచ్చింది. ఈ క్రమంలో ఇద్దరు స్టూడెంట్స్ అభివృద్ధి చేసిన రోబోట్ ఎలా పనిచేస్తుంది? దాని వల్ల ఉపయోగాలేంటి? తదితర విషయాలు తెలుసుకుందాం.

**అద్భుత ఆవిష్కరణ చేసిన స్టూడెంట్స్**

దుర్గ్ జిల్లాలోని వైశాలి నగర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కవితా సాహు తొమ్మిదో తరగతి, అంజలి పదకొండో క్లాస్ చదువుతోంది. ఈ ఇద్దరూ విద్యార్థినిలు కలిసి మ్యాన్ హోల్స్, మురుగు కాలువల లోపలికి వెళ్లి వాటిని శుభ్రం చేసి తనిఖీ చేయగల రోబోట్‌ను సృష్టించారు. ఈ రోబోట్ పారిశుధ్య కార్మికులు మురుగు కాలువల్లోకి దిగి తమ ప్రాణాలను కోల్పోకుండా కాపాడుతుంది. దీంతో ఈ ఇద్దరు స్టూడెంట్స్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి.

**పేద కుటుంబాల నుంచి వచ్చినా!లి**

కవితా సాహు తండ్రి ఆటో డ్రైవర్ కాగా, అంజలి చౌహాన్ తండ్రి పారిశుధ్య కార్మికుడు. అయితే పరిమిత వనరులు, సవాళ్లు ఉన్నప్పటికీ కవిత, అంజలి తాము అనుకున్నది సాధించారు. పారిశుధ్య కార్మికుల కోసం అద్భుత ఆవిష్కరణ చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. టాలెంట్ ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు. ఈ రోబోట్ పైపు ఆకారానికి అనుగుణంగా ఉంటుందని ఆవిష్కర్తలో ఒకరైన కవితా సాహు తెలిపింది. విషపూరిత వాయువులు ఉన్న ప్రాంతాలలో ఇది పనిచేస్తుందని పేర్కొంది. ఇరుకైన ప్రదేశాలను కూడా తనిఖీ చేసి శుభ్రపరుస్తుందని వెల్లడించింది. ఈ నమూనాను పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రూపొందించామని స్పష్టం చేసింది. అక్కడ కెమిస్ట్రీ లెక్చరర్ రీతూ హండా తమకు మార్గనిర్దేశం చేశారని పేర్కొంది. తన తోటి ఆవిష్కర్త అంజలి చౌహాన్ తండ్రి పారిశుధ్య కార్మికుడని కవిత వివరించింది. ఆయన నిరంతరం అనారోగ్యంతో బాధపడుతున్నాడని స్పష్టం చేసింది. అదే పారిశుధ్య కార్మికుల ఈ ప్రమాదకరమైన పనికి సురక్షితమైన ప్రత్యామ్నాయం ఉందా? అని ఆలోచించేలా చేసిందని పేర్కొంది.

# మంచి చేసే మెంతి

ఇంట్లో మెంతికూర వండితే చాలు.. అమ్మో ఆ చేదు రుచి మాకొద్దంటారు చాలామంది. కానీ, చేదులోనే మంచి ఉందన్న విషయాన్ని గ్రహించకుండా ఏదేదో తిని మన ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నాం.మెంతి చేసే మేలు అంతా ఇంతా కాదండోయ్.. మన ఆరోగ్యానికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుంది. మెంతి ఆకుల్లో పుష్కలమైన ఫైబర్ ఉంటుంది.షుగర్‌తో బాధపడేవారికి మెంతికూర ఎంతో మేలు చేస్తుంది. రక్తంలోని చెక్కర స్థాయులను నియంత్రిస్తుంది. ఈ కూరలో ఉండే ఫైబర్ పేగులను శుభ్రం చేసి జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు మెంతికూరతో వండిన పదార్థాలు తినడం ఉత్తమం.మెంతి ఆకుల్లోని ఫ్లేవనాయిడ్స్ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడంలో సాయపడతాయి. అలాగే కీళ్ల మంట, వాపు సమస్యలను నివారిస్తాయి. మెంతి ఆకుల్లో యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతాయి. చర్మంపై ముడతలు, మచ్చలు రాకుండా యవ్వనంగా కనిపిస్తారు. మెంతిలో ఉండే ఐరన్ హిమోగ్లోబిన్ లెవెల్స్ పెంచి రక్తహీనత రాకుండా కాపాడుతుంది. తద్వారా శరీరానికి ఆక్సిజన్ సరఫరా ఎక్కువ పెరగడంతో మరింత శక్తిమంతంగా తయారవుతాం. మెంతి కూర తినడం వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం కూడా మెరుగవుతుంది. బాలింతల్లో పాల ఉత్పత్తిని కూడా పెంచుతుంది.



# ద్రాక్ష పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాల్సిందే..



మన ఆరోగ్యానికి మేలు చేసే పండ్లల్లో ద్రాక్ష పండ్లు కూడా ఒకటి. ఇవి ఆకుపచ్చ, ఎరుపు, నలుపు, ఊదా వంటి రంగుల్లో లభ్యమవుతాయి. ద్రాక్ష పండ్లు చాలా రుచిగా ఉంటాయి.వీటిని పిల్లలు కూడా ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. ప్రస్తుతం ఇవి కూడా మనకు అని వేళలా అందుబాటులో తక్కువ ధరల్లో లభిస్తున్నాయి. ద్రాక్ష పండ్లను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక వీటిని ఎవరైనా ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ద్రాక్ష పండ్లల్లో ఉండే పోషకాలు, వీటిని ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటో పోషకాహార వైద్య నిపుణులు వివరిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

ద్రాక్ష పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. దీంతో మనం దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కూడా మెరుగుపడుతుంది. ద్రాక్ష పండ్లల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. ద్రాక్ష పండ్లను తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది. వీటిలో రెస్వెరాట్రాల్, క్వెర్సెటిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉండడంతో పాటు కణతుల పెరుగుదలను నిరోధించడంలో కూడా సహాయపడతాయి.


**రోగ నిరోధక శక్తికి..**

జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఈ పండ్లు మనకు దోహదపడతాయి. ద్రాక్షలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల మలబద్దకం సమస్య తగ్గుతుంది. మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ద్రాక్ష పండ్లల్లో విటమిన్ సి, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. శరీర రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. ద్రాక్షపండ్లను తీసుకోవడం వల్ల వాతావరణ మార్పుల కారణంగా వచ్చే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాం. అలాగే ద్రాక్ష పండ్లల్లో లుటిన్, జియాక్సంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వయసు పై బడడం వల్ల వచ్చే అంధత్వాన్ని తగ్గించడంలో ఈ పండ్లు మనకు ఎంతో దోహదపడతాయి.

**మెదడు పనితీరుకు..**

ద్రాక్ష పండ్లను తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అల్జీమర్స్ వంటి న్యూరో డీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఈ పండ్లు దోహదపడతాయి. అదే విధంగా ద్రాక్ష పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను ఇవి తక్కువగా ప్రభావితం చేస్తాయి. కనుక మధుమేహం ఉన్న వారు వీటిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ద్రాక్ష పండ్లల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. శరీరంలో హైడ్రేషన్ స్థాయిలను అదుపులో ఉంచడంలో ఈ పండ్లు మనకు దోహదపడతాయి. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ద్రాక్ష పండ్లు మనకు సహాయపడతాయి. వీటిలో క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈ పోషకాలు తోడ్పడతాయి. ఈ విధంగా ద్రాక్ష పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవాలని పోషకాహార వైద్యులు చెబుతున్నారు.

# అన్నాన్ని ఇలా తింటే ఎన్నో లాభాలు కలుగుతాయి..!



బియ్యం మన ఆహారంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎన్నో ఏళ్లుగా మనం బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నాం. ప్రపంచ జనాభాలో 3/4 వంతు మంది బియ్యాన్ని ప్రధాన ఆహారంగా తీసుకుంటున్నారు.బియ్యాన్ని వండడం సులభంగా ఉండడంతో పాటు బియ్యంతో వండిన అన్నం సులభంగా జీర్ణమవుతుంది. పిల్లల నుండి పెద్దల వరకు దీనిని సులభంగా జీర్ణించుకోగలుగుతారు. అలాగే అన్నంతో ఏ కూర కలిపి తీసుకున్నా కూడా చాలా రుచిగా ఉంటుంది. ఇతర ఆహారాలు లేని పూర్వకాలంలో అన్నాన్నే ఎక్కువగా తీసుకునే వారు. అయినప్పటికీ వారు చాలా ఆరోగ్యంగా ఉండేవారు. కానీ ప్రస్తుత కాలంలో బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడానికి చాలా మంది సంకోచిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల శరీర బరువు పెరుగుతుందని చాలా మంది నమ్ముతున్నారు. సాయంత్రం సమయంలో జీవక్రియ మందగించి తిన్న ఆహారం కొవ్వుగా మారుతుందని చాలా మంది భావిస్తున్నారు. కానీ ఇది అపోహ మాత్రమేనని వైద్యులు చెబుతున్నారు.శరీర బరువు ఇలా పెరుగుతారు..రాత్రి పూట అన్నం తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుందని చెప్పడానికి ఎటువంటి శాస్త్రీయ అధ్యయనాలు లేవని వారు తెలియజేస్తున్నారు. అన్నం తీసుకునే సమయం, దాని పరిమాణం అలాగే రోజంతా మనం తీసుకునే క్యాలరీల పైనే మన శరీర బరువు ఆధారపడి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మనం తీసుకునే క్యాలరీల కంటే మనం ఖర్చు చేసే క్యాలరీలు తక్కువగా ఉన్నప్పుడు శరీర బరువు పెరుగుతుంది. అలాగే మన శరీరం రాత్రి పూట కూడా పని చేయడం ఆగదు. రాత్రి నిద్రించే సమయంలో శరీరం నెమ్మదిస్తుంది. శ్వాస తీసుకోవడం, రక్తప్రసరణ, కండరాల మరమ్మత్తు వంటి ముఖ్యమైన పనుల కోసం క్యాలరీలను బర్న్ చేస్తూనే ఉంటుంది. నిద్రించే సమయంలో అనగా మనం రాత్రి విశ్రాంతి తీసుకునే సమయంలో మన శరీరంలో జీవక్రియ చురుకుగా ఉంటుందని అమెరికా జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ జరిపిన పరిశోధనలల్లో వెల్లడైంది. రాత్రి మనం నిద్రించిన తరువాత కూడా మన శరీరం శక్తిని వినియోగించుకుంటుందని వెల్లడైంది.అన్నంలో ఉండే పిండి పదార్థాలు కారణం..కనుక రాత్రిపూట తీసుకునే అన్నం శరీర బరువు పెరగడానికి కారణం కానే కాదని మనం రోజంతా తీసుకునే క్యాలరీలే శరీర బరువు పెరగడానికి ముఖ్య కారణమని వారు చెబుతున్నారు. అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్స్ బరువు పెరగడానికి కారణమే అయినప్పటికీ అన్నాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకున్నప్పుడే శరీర బరువు పెరుగుతుంది. అన్నంలో ఉండే కార్బోహైడ్రేట్స్ శరీరానికి శక్తిని అందిస్తాయి. తగినంత శారీరక శ్రమ లేకపోవడం వల్ల అధిక బరువు అనే సమస్య తలెత్తుతుంది. అధిక క్యాలరీలు కలిగిన ఆహారంతో అన్నాన్ని కలిపి తీసుకోవడం వల్ల శరీర బరువు మరీ ఎక్కువగా పెరుగుతుంది. కనుక అన్నాన్ని తక్కువ పరిమాణంలో తీసుకుంటేనే కడుపు నిండడానికి ప్రోటీన్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. అలాగే రాత్రి పూట పాలిష్ చేసిన బియ్యానికి బదులు రెడ్ రైస్, బ్రౌన్ రైస్ వంటి వాటిని తక్కువ క్యాలరీలు కలిగిన ఆహారంతో కలిపి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర బరువు పెరగకుండా ఉంటుంది.

రాత్రి పూట ఇలా తినాలి..ఇక గ్లైసెమిక్ ఇండెక్స్, బ్లడ్ షుగర్ మన ఆకలిని, కొవ్వు నిల్వలను బాగా ప్రభావితం చేస్తాయి. పాలిష్ చేసిన బియ్యాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక తెల్ల బియ్యానికి బదులు బ్రౌన్ రైస్ వంటి వాటిని పప్పు దినుసులు, ప్రోటీన్ ఉండే ఆహారాలతో కలిపి తీసుకోవాలి. అంతేకాకుండా అన్నంతో ఫ్రైడ్ రైస్, కొవ్వులు, చక్కెరలు కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కనుక ఇంటి భోజనాన్ని తీసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక చెప్పాలంటే కార్బోహైడ్రేట్స్ రాత్రి నిద్రను మెరుగుపరుస్తాయని వైద్యులు చెబుతున్నారు. కార్బోహైడ్రేట్స్ సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఇది మంచి నిద్రకు దారి తీస్తుంది. రాత్రి బాగా నిద్రించిన వ్యక్తులు మరుసటి రోజు ఆకలిని బాగా నియంత్రించుకుంటారు. కనుక సరైన పరిమాణంలో, సరైన ఆహారాలతో అన్నాన్ని కలిపి తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కనుక రాత్రిపూట అన్నాన్ని తీసుకున్నప్పటికీ తగిన మొత్తంలో సరైన ఆహారాలతో తీసుకోవడం మంచిదని తద్వారా శరీర బరువు కూడా పెరగకుండా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

## ఈ సమస్యతో బాధపడుతున్నారా?



వాతావరణంలో మార్పు, కాలుష్యం, ఆహారపు అలవాట్ల వల్ల చర్మం చాలాసార్లు అలెర్జీని ఎదుర్కోవలసి వస్తుంది. వాతావరణంలో ఏదైనా మార్పు లేదా దుమ్ము, మట్టి, పూల పుప్పొడి ప్రభావం చర్మంపై మొదట కనిపిస్తుంది. చాలా మందికి చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. అలెర్జీల సమయంలో ఎర్రటి దద్దుర్లు వస్తాయి. వాతావరణం చల్లగా ఉన్నా లేదా వేడిగా ఉన్నా, ముందుగా ప్రభావం చర్మంపై మాత్రమే కనిపిస్తుంది. ఈ దద్దుర్లు (స్కిన్ అలర్జీలు) కారణంగా ప్రభావితమైన వ్యక్తి చర్మంపై దురద, మంట మొదలవుతుంది. అయితే, కొన్నిసార్లు తప్పుడు నూనె లేదా క్రీమ్ వాడకం కూడా ఎర్రటి దద్దుర్లు రావడానికి కారణం కావచ్చు. దీని నుండి ఉపశమనం కోసం, బాధిత వ్యక్తి వైద్యుని సలహాతో పాటు ఇంటి చిట్కాలను పాటించవచ్చు. అలాంటి కొన్ని హౌం రెమెడీస్ తెలుసుకుందాం.

కొబ్బరి నూనె: చర్మానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది, కొబ్బరి నూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మంపై అలర్జీలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. కొబ్బరి నూనె చర్మ సంరక్షణలో ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది, ఎందుకంటే వైద్యులు కూడా దీనిని ఉపయోగించమని సిఫార్సు చేస్తారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు సమస్య ఉన్న చోట కొబ్బరి నూనెను రాయండి. ఆ ప్రాంతాన్ని సున్నితంగా మసాజ్ చేసి, తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చాలా ఉపశమనం ఇస్తుంది.కలబంద: ఇది హీలింగ్ క్వాలిటీని కలిగి ఉందని, అందుకే చర్మానికి సంబంధించిన సమస్యలను తొలగించడంలో ఇది ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. చర్మం నుండి దురద, అలెర్జీలు కాకుండా, అలోవెరా కూడా మెరుస్తూ , హైడ్రేటెడ్ గా ఉంచడానికి పనిచేస్తుంది. మీరు అలోవెరా జెల్‌ను మాష్ చేసి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేసి కొన్ని నిమిషాల తర్వాత సాధారణ నీటితో తొలగించండి. ఇలా చేయడం వల్ల అలర్జీని చాలా వరకు దూరం చేసుకోవచ్చు.

తులసి: తులసిలో ఉండే ఔషధ గుణాల వల్ల చర్మమే కాదు, మీ ఇతర ఆరోగ్య సమస్యలు కూడా దూరం అవుతాయి. తులసి ఆకులను గ్రైండ్ చేసి పేస్ట్ లా తయారు చేసి, దానికి తేనె కలపండి. కావాలంటే, తులసి ఆకుల పేస్ట్‌ను చర్మంపై పూయవచ్చు. దీన్ని అప్లై చేయడం ద్వారా చర్మంపై ఎరుపు, దురద, నొప్పి వంటివి తొలగిపోతాయి.

## మైగ్రేన్‌కు చెక్ పెట్టే అద్భుత ఔషధం 'అల్లం' టీ!



ప్రస్తుత కాలంలో చాలామందిని వేధించే ప్రధాన సమస్య మైగ్రేన్ లేదా వన్‌సైడ్ హెడేక్. ఈ నొప్పి వచ్చినప్పుడు తక్షణ ఉపశమనం కోసం చాలామంది పెయిన్ కిల్లర్స్‌ను ఆశ్రయిస్తుంటారు. అయితే, మన వంటింట్లో లభించే అల్లం ఈ సమస్యకు చక్కటి పరిష్కారం చూపుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.అల్లంలో ఉండే 'జింజెరాల్ల 'షోగాల్ల అనే క్రియాశీలక సమ్మేళనాలు మైగ్రేన్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో మంటను, నొప్పిని తగ్గించే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అలాగే మైగ్రేన్‌కు (వీఱఅస్త్రతీఋఱఅవ) కారణమయ్యే రక్తనాళాలను ప్రేరేపించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. 2020లో పబ్ మెడ్‌లో ప్రచురించిన మెటా అనాలసిస్ ప్రకారం, అల్లం తీసుకున్న రెండు గంటల్లోనే మైగ్రేన్ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందని తేలింది.సాధారణ తలనొప్పి లేదా మైగ్రేన్ వచ్చినప్పుడు అల్లం టీ లేదా కషాయం తాగడం మంచిది. నీటిలో అల్లం ముక్కలు వేసి మరిగించి, గోరువెచ్చగా అయ్యాక తేనె కలుపుకుని తాగవచ్చు. రుచి కోసం పుదీనా లేదా ధనియాలు కూడా జతచేయవచ్చు. ఈ సహజ చిట్కా నొప్పిని తగ్గించడమే కాకుండా, మైగ్రేన్ వల్ల కలిగే వికారాన్ని కూడా తగ్గిస్తుంది. అయితే తీవ్రమైన సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించడం మంచిది.

## మహిళలకు హెచ్చరిక: నిద్రలేమితో ప్రమాదకరమైన బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు!

నిద్రలేమి లేదా నిద్రవేళల్లో తరచూ మార్పులు చేసుకోవడం మహిళల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని తాజా అధ్యయనం హెచ్చరించింది. ముఖ్యంగా నైట్ షిఫ్టుల్లో పనిచేసే మహిళల్లో శరీరంలోని 'జీవ గడియారం' దెబ్బతినడం వల్ల, అత్యంత ప్రమాదకరమైన రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ

## ఉదయం లేవగానే ఈ 7 తప్పులు చేస్తున్నారా?

మంచి రోజు అనేది మంచి ఉదయంతోనే మొదలవుతుంది. కానీ మనలో చాలామంది లేవగానే చేసే కొన్ని పొరపాట్ల వీఱర్ఘుఎవం) వల్ల రోజంతా అలసట, నీరసంతో బాధపడుతుంటారు. కొందరు నిపుణుల అభిప్రాయం ప్రకారం, మనం రోజూ చేసే 7 చెడు అలవాట్లు మన ఆరోగ్యాన్ని) ఎలా దెబ్బతీస్తున్నాయో ఇప్పుడు చూద్దాం.మొబైల్ చూడటం: కళ్లు తెరిచిన వెంటనే ఫోన్ చూసే అలవాటు చాలామందికి ఉంది. దీనివల్ల మెదడుపై ఒత్తిడి పెరిగి, రోజంతా ఆందోళనగా అనిపిస్తుంది.నీళ్లు తాగకపోవడం: రాత్రంతా నిద్రపోవడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. లేవగానే నీళ్లు తాగకపోతే మెటబాలిజం మందగిస్తుంది.పరగడుపున టీ/కాఫీ: ఖాళీ కడుపుతో ఫిన్ తీసుకోవడం వల్ల ఎసిడిటీ సమస్యలు వస్తాయి.బ్రేక్‌ఫాస్ట్ మానేయడం: ఉదయం అల్పాహారం తీసుకోకపోతే శరీరానికి కావాల్సిన శక్తి అందక, మెదడు పనితీరు మందగిస్తుంది.అలారం స్నూజ్ చేయడం: పదే పదే అలారం ఆపి పడుకోవడం వల్ల నిద్ర చక్రం దెబ్బతిని, మరింత బద్ధకంగా తయారవుతారు.వేడి నీళ్ల స్నానం: ఉదయాన్నే మరీ వేడి నీళ్లతో స్నానం చేస్తే శరీరం రిలాక్స్ అయి నిద్రమత్తు వస్తుంది. చల్లని లేదా గోరువెచ్చని నీరే మంచిది.చ్కర పదార్థాలు: ఉదయాన్నే స్వీట్స్ లేదా ఎక్కువ షుగర్ ఉన్న ఆహారం తీసుకుంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, అంతే వేగంగా పడిపోతాయి.ఈ చిన్న అలవాట్లను (వీశీతీఅఱఅస్త్ర వీఱర్ఘుఎవం) మార్చుకుంటే, మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంటుంది. ఉదయాన్నే ఆరోగ్యకరమైన అలవాట్లతో రోజును ప్రారంభించండి.

# హిట్ మెషిన్ రేసులో ఇద్దరు హీరోలా?






హిట్ మెషిన్ అనీల్ రావిపూడికి ఇంత వరకూ వైఫల్యం ఎదురవ్వలేదు. దర్శకధీరుడు రాజమౌళి తర్వాత అప జయం ఎరుగని మరో దర్శకుడిగా రికార్డు సృష్టించాడు. రాజమౌళి తర్వాత రాజమౌళి అంతటి వాడిగా నీరాజనాలు అందుకుంటున్నాడు. తాను తీసేవి గొప్ప కథలు కాకపోయినా ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తున్నాడు. నిర్మాతకు లాభాలు తెచ్చి పెడుతున్నాడు. హీరోలకు వరుస విజయాలు అందిస్తున్నాడు. ఇప్పటికే ఎనిమిది వరుస విజయాలు అందుకున్న అనీల్ తాజాగా రిలీజ్ అయిన -మనశంకరవ రప్రసాద్ గారు- తో తొమ్మిదవ సక్సెస్ ను కూడా ఖాతాలో వేసుకున్నాడు.

ఈ సంక్రాంతి కూడా అనీల్ దే అనిపించాడు. మిగతా మూడు చిత్రాల రిలీజ్ అనంతరం ఎమ్ ఎస్ జీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుంది? అన్నది ఓ అంచనా వస్తుంది. ఇప్పటికే అనీల్ ఖాతాలో వరుసగా ట్రిపుల్ హ్యాట్రిక్ నమోదైనట్లే. దీంతో అనీల్ 10వ సినిమా ఏ హీరోతో ఉంటుంది? అనే చర్చ మొదలైంది. ఆయన సినిమా మొదలు పెడితే గనుక ఇదే ఏడాదే ఆ సినిమా రిలీజ్ అవుతుంది. అందులో ఎలాంటి డౌట్ లేదు. సంవత్సరాల పాటు హీరో, నిర్మాతల సమయాన్ని తినే దర్శకుడు కాదు. కాబట్టి పదవ సినిమా ఏడాది ముగింపులోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది.అయితే అందులో హీరో ఎవరవుతారు? అన్నదే ఆసక్తికరం. ఇప్పటికే కింగ్ నాగార్జున పేరు జోరుగా వినిపిస్తోంది. అనీల్ కూడా కింగ్ విషయంలో పాజిటివ్ గా ఉన్నాడు. నాగ్ తో పనిచేస్తే సీనియర్లు అందర్నీ కవర్ చేసినట్లు అవుతుందని భావిస్తున్నాడు. ఆ దిశగా అనీల్ సీరియస్ గానే ఆలోచన చేస్తున్నాడు అన్నది కాదనలేని నిజం. ఇదే జరిగితే టాలీవుడ్ లో మొదటి న్యూ-ఏజ్ డైరెక్టర్గా అనిల్ అరుదైన గుర్తింపు దక్కినట్లే. ప్రస్తుతం నాగార్జున తన 100వ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ పై మరో రెండు నెలల్లో క్లారిటీ వస్తుంది.అనంతరం నాగ్ షెడ్యూల్ కూడా బయటకు వస్తుంది. దాన్ని బట్టి అనీల్ ప్లాన్ చేసే ఛాన్స్ లేకపోలేదు.అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి సీక్వెల్ చేసే ఆలోచన ఉన్నట్లు కూడా రావిపూడి ఇప్పటికే హింట్స్ ఇచ్చాడు. కానీ ఈ కాంబినేషన్ ఇప్పటికప్పుడే రిపీట్ అవ్వదు. అందుకు సమయం పడుతుంది. చిరంజీవి-వెంకేటష్ తో మల్టీస్టారర్ కూడా ఉంది కాబట్టి సీక్వెల్ కి కాస్త సమయం తీసుకుంటాడు.వెంకటేష్ కూడా మరో సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. అలాగే దిల్ రాజు బ్యానర్లో అనీల్ మరో సినిమా చేయాల్సి ఉంది. అందులో హీరో ఎవరు? అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. పవన్ కళ్యాణ్ తో రాజుగారు ముందుకొచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. కానీ అది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి.



**శ్రేయా ధన్వంతరి బ్లాక్ లేస్‌లో గ్లామ్ అందిస్తోంది**

# ప్రైవసీ లీక్.. ఫోటోగ్రాఫర్లపై కృతి చిర్రు బుర్రు



బాలీవుడ్ లో స్టార్ స్టాటస్ దిశగా దూసుకెళ్లిన కృతి సనన్ ఇటీవల వ్యక్తిగత వ్యవహారాల కారణంగా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తోంది. కృతి ఎయిర్‌పోర్ట్ వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. తన సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల కోసం ఉదయపూర్ వెళ్తున్న క్రమంలో జరిగిన ఒక సంఘటనపై నెటిజన్లు, సెలబ్రిటీలు ప్రైవసీ గురించి గళమెత్తుతున్నారు.ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కొద్దిరోజులుగా తన సోదరి నుపుర్ సనన్ వివాహ వేడుకల హడావుడిలో ఉన్న కృతి సనన్, ఎయిర్‌పోర్ట్‌లో తన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఫోన్‌లో ఏదో వ్యక్తిగతమైన విషయంలో కాస్త భావోద్వేగానికి లోనయ్యారు. ఆ సమయంలో స్టిల్ ఫోటోగ్రాఫర్లు ఆమెను చుట్టుముట్టి ఫోటోలు తీయడానికి ప్రయత్నించారు. అది నచ్చని కృతి చాలా అసహనానికి, కోపానికి గురయ్యారు. అయితే కృతి విముఖత వ్యక్తం చేసినా, ఈ వీడియో ఇంటర్నెట్ లో వైరల్ కావడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కృతికి చాలామంది సహచరులతో పాటు నెటిజనుల మద్ధతు దక్కింది. సెలబ్రిటీలైనా సరే వారికి కూడా వ్యక్తిగత భావోద్వేగాలు ఉంటాయి. కుటుంబ వేడుకల సమయంలో ఇలా కెమెరాలతో వెంటపడటం సరికాదు అంటూ ఫోటోగ్రాఫర్లపై విరుచుకుపడ్డారు. గతంలో ఆలియా భట్, అనుష్క శర్మ కూడా ఇటువంటి ప్రైవసీ భంగంపై తీవ్రంగా స్పందించారు. అయితే కొందరు మాత్రం పబ్లిక్ ఫిగర్ విషయంలో ఇవన్నీ తప్పవు అని వాదిస్తున్నారు.

**సోదరి నుపుర్ పెళ్లి సందడి:**

నుపుర్ సనన్ తన ప్రియుడు స్టెబిన్ బెన్ ని ఉదయపూర్‌లోని ఓ విలాసవంతమైన వేడుకలో పెళ్లాడారు. అయితే కృతికి సంబంధించిన ఈ లీక్డ్ వీడియో మూమెంట్ వైరల్ అవ్వడం తనను మరింత కలవరపెట్టింది.నిజానికి కృతి సనన్ ప్రశాంత స్వభావం ఉన్న అమ్మాయి. సహజంగా కోపం రాదు. కానీ తన కుటుంబానికి సంబంధించిన విషయంలో ప్రైవసీ దెబ్బతిన్నప్పుడు ఆమె కోపం అదుపు తప్పింది. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలను ఇలా కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పెట్టడం సరైనదేనా? ప్రజలే దీనికి సమాధానం చెప్పాలి. కృతి సనోన్ టాలీవుడ్ బాలీవుడ్ లో ప్రముఖ నటి కాగా, నుపుర్ సనన్ టాలీవుడ్ లో రవితేజ సరసన టైగర్ నాగేశ్వరరావు అనే చిత్రంలో నటించింది.